https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 | సంచిక : 283 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | ఆదివారం, ఆగస్టు,9, 2026 | పేజీలు : 8 | వెల : రూ.1/-

### ఈ20 పెట్రోల్‌లో క్లోరైడ్, నీరు..?

## ఈ20లో కల్తీపై ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు





**పరీక్షల్లో నాణ్యత ప్రమాణాలు సరిగానే ఉన్నాయని వెల్లడి**
**వందకుపైగా నమూనాల్లో ఒక పీపీఎం లోపే క్లోరైడ్**
**ఇథనాల్ నమూనాల్లోనూ పరిమిత స్థాయిలోనే క్లోరైడ్**
**నీరు కలిసిన ఆనవాళ్లు కనిపించలేదని ప్రకటన...**

**న్యూఢిల్లీ,ఆగస్టు,7:**
ఈ20 పెట్రోల్‌లో క్లోరైడ్,నీటి కల్తీ ఉందంటూ వస్తున్న వార్తలపై ప్రభుత్వ చమురు సంస్థలు స్పందించాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన విస్తృత పరీక్షల్లో ఇంధనంలో కల్తీ ఉన్నట్లు ఆధారాలు కనిపించలేదని స్పష్టం చేశాయి. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపాయి. ఇండియన్ ఆయిల్,భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు కలిసి ఈ పరీక్షలు నిర్వహించాయి. శుద్ధికేంద్రాలు, ఇథనాల్‌తయారీ కేంద్రాలు, నిల్వ కేంద్రాలు, రవాణా కేంద్రాలు, పెట్రోల్ బంకుల నుంచి యాదృచ్ఛికంగా నమూనాలు సేకరించారు. శుద్ధి కేంద్రాల నుంచి తీసుకున్న వందకు పైగా పెట్రోల్ నమూనాలను పరీక్షించగా వాటిలో క్లోరైడ్‌స్థాయి ఒక పీపీఎం లేదా అంతకంటే తక్కువగా ఉన్నట్లు సంస్థలు తెలిపాయి. దీంతోశుద్ధి కేంద్రాల నుంచి బయటకు వస్తున్న పెట్రోల్ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని పేర్కొన్నాయి. దేశవ్యా ప్తంగా 80 ఇథనాల్ తయారీ కేంద్రాల నుంచి కూడా నమూనాలు సేకరించారు. వాటిలో క్లోరైడ్ స్థాయి మూడు పీపీఎం కంటే తక్కువగా నమోదైనట్లు వెల్లడించారు. పెట్రోల్ కలిపే ముందు ఇథనాల్ నాణ్యతను క్షుణ్ణంగా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. నిల్వ కేంద్రాలు, ట్యాంకర్ రవాణా ప్రాంతాల్లోనూ ఈ20పెట్రోల్, ఇథనాల్ నమూనాలను పరీక్షించారు. 80కి పైగా నమూనాల్లో క్లోరైడ్ స్థాయి మూడు పీపీఎం కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది. పెట్రోల్ బంకుల్లోనూ తనిఖీలు మరింత పెంచారు. ఇప్పటివరకు వెయ్యికి పైగా నమూనాలు సేకరించగా,పరిశీలించిన 160 నివేదికల్లో క్లోరైడ్‌స్థాయి సున్నా నుంచి మూడు పీపీఎం మధ్యలోనే ఉన్నట్లు సంస్థలు తెలిపాయి. ఈ20లో వందల పీపీఎం క్లోరైడ్ ఉందన్న ఆరోపణలకు ఈఫలితాలు భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నాయి. అయితే నాలుగు ప్రాంతాల్లో మాత్రం క్లోరైడ్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ఇంధన సరఫరాను వెంటనే నిలిపివేశారు. సమస్యకు కారణం ఏంటో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకున్న తర్వాతే సరఫరాను పునరుద్ధరించినట్లు సంస్థలు తెలిపాయి. ఈ20లో నీరు కలిసిందన్న ఆరోపణలపైనా చమురు సంస్థలు వివరణ ఇచ్చాయి. దేశవ్యాప్తంగా సుమారు 90 వేల పెట్రోల్ బంకుల్లో భూగర్భ ఇంధన ట్యాంకులను తనిఖీచేస్తున్నట్లు తెలిపాయి. నీరు లోపలికి చేరిందా? లేదా?అన్నది ప్రతి బంకులో రోజుకు ఎనిమిది నుంచి పన్నెండు సార్లు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఇప్పటివరకు నిర్వ హించిన తనిఖీల్లో భూగర్భ ట్యాంకుల్లోకి నీరు చేరినట్లు ఎలాంటి ఆధా రాలు కనిపించలేదని స్పష్టం చేశాయి. ఇంధన నాణ్యతపై నిరంతరం నిఘా కొనసాగుతుందని మూడు సంస్థలు వెల్లడించాయి.

## ఇటలీకి స్పెయిన్ షాక్..!

### సరిహద్దుల్లో తనిఖీల పునరుద్ధరణ..!



**ఇటలీ నుంచి వచ్చే ప్రయాణికులపై సరిహద్దు తనిఖీలను పునరుద్ధరించిన స్పెయిన్**
**తమపై ఇటలీ ఏకపక్షంగా ఆంక్షలు విధించడమే దీనికి కారణమని వెల్లడి**
**స్పెయిన్‌లోని స్యూటా వలసదారుల సంక్షోభం వల్లే ఈ పరిస్థితికి దారితీసింది**
**ఈ పరిణామంతో యూరోపియన్ యూనియన్‌లో ముదిరిన విభేదాలు**

**న్యూఢిల్లీ,ఆగస్టు,7:**
యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలైన స్పెయిన్,ఇటలీ మధ్య సరిహద్దు వివాదం ముదురుతోంది. తమ ప్రయాణికులపై ఇటలీ ఏకపక్షంగా సరిహద్దు తనిఖీలు ప్రవేశపెట్టడంతో, స్పెయిన్ కూడా ప్రతీకార చర్యలకు దిగింది. శనివారం నుంచి ఇటలీనుంచి వచ్చే ప్రయాణికులపై తాత్కాలికంగా సరిహద్దు తనిఖీలను పునరుద్ధరిస్తున్నట్లు స్పెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ 7 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, పోర్టులు, విమానాశ్రయాల్లో ఇటలీ నుంచి వచ్చేవారి గుర్తింపు కార్డులు, ఇతర పత్రాలను రాండమ్‌గా తనిఖీ చేస్తారని స్పానిష్ ప్రభుత్వం తెలిపింది. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇటలీ తీసుకున్న నిర్ణయం అన్యాయమని, వివక్షాపూరితమని స్పెయిన్ ఆరోపించింది. ఈయూ ప్రయోజనాలకు విరుద్ధమైన ఈచర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. మరోవైపు,ఇటలీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. జాతీయ భద్రత,సరిహద్దు నిర్వహణ కారణాల దృష్ట్యా స్పెయిన్ నుంచి వచ్చే మూడో దేశ పౌరులపై మాత్రమే తాత్కాలిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, స్పెయిన్ లేదా ఇతర ఈయూ పౌరులకు ఎలాంటిఇబ్బంది ఉండదని స్పష్టం చేసింది. ఈవిషయంలోఎవరి ఒత్తిళ్లకు, అల్టిమేటంలకు తలొగ్గేది లేదని ఇటలీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఉత్తర ఆఫ్రికాలోని స్పానిష్ ప్రాంతమైన స్యూటాకు జులై చివర్లో భారీగా వలసదారులు రావడమే ఈవివాదానికి అసలు కారణం.దాదాపు 80,000 మంది వలసదారులు స్యూటాలోకి ప్రవేశించగా, వీరిలో ఇంకా 3,000నుంచి 5,000 మంది అక్కడే ఉండటంతో మానవతా సంక్షోభం తలెత్తింది. వలసదారుల సంక్షోభం కారణంగానే ఇటలీసరిహద్దు నియంత్రణలను ప్రకటించింది. ఈ పరిణామం షెంజెన్ ప్రాంతంలో సరిహద్దు నిర్వహణపై ఈయూ దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది.

### 100 అడుగుల లోయలోకి బస్సు..

## ఏడుగురి మృతి..

*హిమాచల్‌ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో ఘటన - మరో 11 మందికి తీవ్ర గాయాలు*
*మృతుల్లో బస్సు డ్రైవర్, కండక్టర్ - ప్రమాద సమయంలో బస్సులో 20-25 మంది*
*మలుపు వద్ద అదుపుతప్పడంతో ప్రమాదమని ప్రాథమిక సమాచారం*



**చంబా,ఆగస్టు,7:**
హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంబా జిల్లాలో ప్రయాణికు లతో వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపుతప్పి సుమారు 100 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 11మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు డ్రైవర్,కండక్టర్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శర్మ ట్రావెలర్స్‌కు చెందిన బస్సు శనివారం ఉదయం సుమారు 6.30 గంటలకు బైరాగఢ్ నుంచి చంబా పట్టణానికి బయలుదేరింది.

దాదాపు మూడు కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత చాలుజ్ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. మలుపు తిప్పుతున్న సమయంలో డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం రోడ్డుపై నుంచి జారి లోయలో పడినట్లు ప్రాథమిక సమాచారం.

ప్రమాద స్థలానికి దిగువన ఉన్న మరో రోడ్డుపై బస్సు పడిపోయింది. ప్రమాద తీవ్రతకు వాహనం నుజ్జునుజ్జయింది. నుజ్జునుజ్జయిన బస్సులో చిక్కుకున్న బాధితులను బయటకు తీసేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. గాయపడిన 11మందిని తిస్సా పట్టణంలోనిఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఇంకా నిర్ధారణ కాలేదని చంబా జిల్లా ఎస్పీ విజయ్ సక్లానీ తెలిపారు. ప్రమాద సమయంలో సుమారు 20 నుంచి 25 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## చర్చలకు సిద్ధం.. లొంగిపోయే ప్రసక్తే లేదు



**- ఇరాన్ అధ్యక్షుడి సంచలన వ్యాఖ్యలు**
**ఆంక్షలతో తమను లొంగదీసుకోలేరన్న ఇరాన్ అధ్యక్షుడు - అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టీకరణ..**

**న్యూఢిల్లీ,ఆగస్టు,7:**
అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక,దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు,బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతో కూడిన సంబంధాలనే కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. టెహ్రాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ ఏ దేశంతోనూ యుద్ధాన్ని గానీ, ఉద్రిక్తతలను గానీ కోరుకోవడం లేదు. ప్రాంతీయ,అంతర్జాతీయ వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి మేంఎల్లప్పుడూసిద్ధం" అని తెలిపారు."ఆంక్షలు, బెదిరింపుల ద్వారాఇరాన్‌ను లొంగదీసుకోవచ్చనిఎవరైనాభావిస్తే అది వారిభ్రమే అవుతుంది" అనిఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్‌తన అణు కార్యక్రమాన్ని విస్తరిస్తోందన్న ఆరోపణలతో అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) గత కొన్నేళ్లుగా ఆ దేశంపైకఠిన ఆర్థికఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌పైఒత్తిడి మరింత పెరుగుతోంది. ఈక్రమంలో, దేశ ప్రయోజనాల విషయంలో కఠినంగా ఉంటామని పెజెష్కియాన్ అంతర్జాతీయసమాజానికి స్పష్టమైన సందేశం ఇచ్చారు. బాహ్య ఒత్తిడిని తట్టుకునేందుకు స్వయం సమృద్ధి సాధించడం,చైనా,రష్యా వంటి ఆసియా దేశాలతోవాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తున్నామని అధ్య క్షుడుపెజెష్కియాన్ తెలిపారు.

## త్వరలోనే ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మరణవార్త..?


### ఇజ్రాయెల్ మీడియాలో సంచలన కథనాలు..!?

**మొజ్తబా ఖమేనీ ఆరోగ్యం అత్యంత ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు**



**న్యూఢిల్లీ,ఆగస్టు,7:**
ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఆరోగ్యంపై మరోసారిచర్చ మొదలైంది. ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ ఇజ్రాయెల్ మీడియా సంచలన కథనాలు ప్రచురించింది. త్వరలోనే ఆయన మరణవార్త వినాల్సి రావచ్చంటూ ఇరాన్ అధికార వర్గాలకు చెందిన వ్యక్తులు పేర్కొన్నట్లు మరో కథనం వెల్లడించింది. అయితే ఈ వార్తలను ఇరాన్ అధికారికంగా ధ్రువీకరించలేదు. ఇజ్రాయెల్‌కు చెందిన ఛానల్ 14.. ఇరాన్‌లోని తమ వర్గాలను ఉటంకిస్తూ మొజ్తబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని పేర్కొంది. ఇదే సమయంలో ఇరాన్‌వైర్ కూడా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్న వర్గాలను ఉటంకిస్తూ ఆయన ఆరోగ్యంపై కీలక వివరాలను వెల్లడించింది. ఇరాన్‌వైర్ కథనం ప్రకారం.. ఫిబ్రవరి 28నఅమెరికా,ఇజ్రాయెల్ జరిపిన దాడి తర్వాత మంత్రివర్గ సభ్యులను ఇప్పటి వరకు మొజ్తబా ప్రత్యక్షంగా కలవలేదని తెలుస్తోంది. ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని, ఏ క్షణంలోనైనా మరణించే అవకాశం ఉందన్న ప్రచారం ఇరాన్ అత్యున్నత నాయకత్వ వర్గాల్లో జరుగుతోందని ఆ కథనం పేర్కొంది. పెజెష్కియాన్ మంత్రివర్గానికి సన్నిహితంగా ఉన్న ఓవ్యక్తి.. మొజ్తబా శారీరక పరిస్థితి బాగోలేదని,ఆయన మరణవార్త వినాల్సి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదనివ్యాఖ్యానించినట్లు ఇరాన్‌వైర్ తెలిపింది. మొజ్తబా ఖమేనీ సుప్రీంలీడర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు బహిరంగ కార్యక్రమాల్లో కనిపించలేదు. ప్రసంగాలు కూడా చేయలేదు. ఆయన పేరుతో ఇరాన్‌అధికారిక మీడియా కేవలం లిఖితపూర్వక ప్రకటనలను మాత్రమే విడుదల చేస్తోంది. దీంతోఆయన ఆరోగ్యపరిస్థితిపైఅనేక అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. అయితే ఇరాన్ అధికారులు మాత్రంగతంలో ఈ వార్తలను ఖండించారు.

## 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఐఎస్ఐ కొత్త కుట్ర




**టర్కీ, పాక్, సౌదీ త్రైపాక్షిక కూటమితో భారత్‌కు ముప్పుందా?**
**ఆపరేషన్ సిందూర్‌తో దెబ్బతిన్న ఐఎస్ఐ కొత్త వ్యూహం..**
**ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చేందుకు హమాస్‌తో పాక్ ఒప్పందం**
**మక్కాలో సౌదీ, టర్కీ, పాకిస్థాన్ చారిత్రక రక్షణ ఒప్పందం**
**భారత్‌కు వ్యతిరేకంగా ఈ కూటమిని పాక్ వాడుకునే అవకాశం..**

**న్యూఢిల్లీ,ఆగస్టు,7:**
భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని నిరంతరం ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్, ఇప్పుడు మరింత ప్రమాదకరమైన ఎత్తుగడలకు తెరలేపింది. భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాడులతో తీవ్రంగా దెబ్బతిన్న తమ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను తిరిగి పునరుద్ధరించేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ.. పాలస్తీనాకు చెందిన హమాస్ ఉగ్రవాద సంస్థతో చేతులు కలిపింది. ఇదేసమయంలో,సౌదీఅరేబియా,టర్కీలతో కలిసి పాకిస్థాన్ ఒక చారిత్రక రక్షణ ఒప్పందం కుదుర్చుకోవడం దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది.

**హమాస్‌తో ఐఎస్ఐ కొత్త వ్యూహం**

భారత ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం, 'ఆపరేషన్ సిందూర్' దాడుల్లో సరిహద్దుల్లోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం కావడంతో ఐఎస్ఐ తన వ్యూహాన్ని పూర్తిగా మార్చింది. గతంలో మాదిరిగా పెద్ద శిబిరాలకు బదులుగా,నగరాల్లో విధ్వంసం సృష్టించే 'అర్బన్‌అసాల్ట్‌టాక్టిక్స్', చిన్నచిన్న గ్రూపులుగా విడిపోయి దాడులు చేసే 'స్మాల్ టెర్రర్ సెల్స్'పై దృష్టి సారించింది. ఇందుకోసంగాజా ప్రాంతంలో పట్టణాల్లో దాడులు చేయడంలో,ఆన్‌లైన్ ద్వారా యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడంలో అనుభవమున్న హమాస్ సహాయాన్ని ఐఎస్ఐ తీసుకుంటోంది. లష్కరే తొయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాదులకు హమాస్‌తో శిక్షణ ఇప్పించేందుకు పాక్ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

**'మక్కా ఒప్పందం'.. ఇస్లామిక్ నాటోనా?**

మరోవైపు, ఆగస్టు 7నమక్కా నగరంలో సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్ దేశాలు 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్'పై సంతకాలు చేశాయి. సౌదీక్రౌన్ ప్రిన్స్‌మహమ్మద్ బిన్ సల్మాన్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ ఈ చారిత్రక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలోని కీలక నిబంధన నాటో కూటమిలోని 'ఆర్టికల్ 5'ను పోలి ఉంది. దీని ప్రకారం,ఈ మూడు దేశాల్లో ఏఒక్కరిపై దాడి జరిగినా.. అది అందరిపై జరిగిన దాడిగానే పరిగణిస్తారు.

**భారత్‌కు సవాలుగా మారిన పరిణామాలు**

ఈ పరిణామాలపై భారత సైన్యం మాజీ ఆర్మీ కమాండర్, వ్యూహాత్మక నిపుణుడు జనరల్ రాజ్‌శుక్లా (రిటైర్డ్)విశ్లేషిస్తూ కీలక విషయాలు వెల్లడించారు. సౌదీ ఆర్థిక బలం,టర్కీ ఆధునిక సైనిక సాంకేతికత, పాకిస్థాన్ సైనిక శక్తి,అణు సామర్థ్యం ఈ ఒప్పందంతో ఏకమయ్యాయని తెలిపారు. ప్రధానంగా పశ్చిమాసియాలో ఇరాన్ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఒప్పందం జరిగినప్పటికీ, పాకిస్థాన్ దీనిని భారత్‌కు వ్యతిరేకంగా ఒక 'రక్షణ కవచం'గా ఉపయోగించుకునే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. టర్కీ తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు పాకిస్థాన్‌తో బంధాన్ని బలోపేతం చేసుకుంటోందని, ఇది భారత భద్రతకు సవాలుగా మారుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో,భారత్ తన చిరకాల మిత్రదేశమైన ఇజ్రాయెల్‌తో నిఘా సమాచార మార్పిడి, డ్రోన్, ఎయిర్ డిఫెన్స్ టెక్నాలజీ వంటి రంగాల్లో బంధాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఈనెల 16న సరూర్నగర్ చెరువు కట్ట పైన కొలువుదీరిన కట్ట మైసమ్మ అమ్మవారి బోనాలు



ఎల్బీనగర్, ఆగష్టు 8 (డీకే చాటింపు):సరూర్నగర్ చెరువు కట్ట పైన కొలువుదీరిన కట్ట మైసమ్మ అమ్మవారి బోనాలు ఈనెల 16న ఆదివారం నాడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గంగపుత్ర భాస్కర్ ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండుగను భక్తుల కోరికల మేరకు ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గంగపుత్ర భాస్కర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోనాలు సమర్పించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.. గత రెండు వారాలుగా ఆదివారాలు అమ్మవారికి బోనాలు సమర్పించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసారని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గంగపుత్ర భాస్కర్ ఆకాంక్షించారు.

## డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్



మహేశ్వరం,ఆగష్టు 8 (డీకే చాటింపు) డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ భగత్ సింగ్ నగర్ ఇందిరహిల్స్ ప్రజలు డ్రైనేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున విషయాన్ని తెలుసుకొని మున్సిపల్ సిబ్బంది నీ పిలిపించి సమస్యను డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ దగ్గరుండి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ,ఇమ్రాన్ అలీ ,కొయ్యడ జనార్ధన్ గౌడ్ గారు.లి

## ఎస్ఐ మారాయి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినబద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగష్టు 8 (డీకే చాటింపు) సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మారాయి ప్రమోషన్ పొందుతున్న సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి శనివారం ఉదయం సరూర్నగర్ పోలీస్ స్టేషన్లో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మారాయి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, ప్రమోషన్ అనంతరం కూడా మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలం దించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి మంచి పేరు సంపాదించాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రవణ్ గౌడ్, శరత్, రఘునందన్ జోషి, హరీష్, శివరాం, నాని, టింకు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 'బ్రిడ్జిమ్యాన్' గిరీష్ భరద్వాజ్

బెంగళూరు: ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గిరీష్ భరద్వాజ్ (76) మరణించారు. దక్షణ కన్నడ జిల్లాలోని సుల్లియాలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దేశవ్యాప్తంగా 140కి పైగా హ్యాంగింగ్ ఫుట్ బ్రిడ్జిలను నిర్మించడంతో ఆయనను 'బ్రిడ్జిమ్యాన్', 'సేతు బంధ్' అని పిలుస్తారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా హ్యాంగింగ్ వంతెనలను నిర్మించడంలో ఆయన పేరుగాంచారు. ఆయన నిర్మించిన 140 హ్యాంగింగ్ బ్రిడ్జిల్లో 120 బ్రిడ్జిలు గ్రామీణ ప్రాంతాల ప్రజలను

ఇతర ప్రాంతాలో అనుసంధానించేందుకు నిర్మించినవి కాగా, మిగిలినవి పర్యాటకం కోసం నిర్మించారు. ఆయన సేవలకు గాను డా.కోట శివరామా కరంత హత్తూరా ప్రశస్తి పురస్కారంతో పాటు భారత ప్రభుత్వం 2017లో 'పద్మశ్రీ'తో సత్కరించింది.దేశవ్యాప్తంగా 140కి పైగా హ్యాంగింగ్ ఫుట్ బ్రిడ్జిలను నిర్మించడంతో ఆయనను 'బ్రిడ్జిమ్యాన్', 'సేతు బంధ్' అని పిలుస్తారు.

# పాపం కింది స్థాయి మహిళా ఉద్యోగులు మంత్రి జూపల్లికి మొరపెట్టుకున్నారు



ఎక్కిరాల కొండల రావు, హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి (డీకే చాటింపు): అది.. హైదరాబాద్లోని సెక్రటేరియెట్ మీడియా సెంటర్. శుక్రవారం సాయంత్రం కొంత మంది మహిళలు అక్కడికి చేరుకున్నారు. వాళ్లు 10 నుంచి 15 మంది వరకు ఉంటారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రెస్ మీట్ ముగించుకొని మీడియా సెంటర్ నుంచి బయటికి వెళ్లి తన కారు ఎక్కుతుండగా వచ్చి కలిశారు. దీంతో ఆయన.. వారితో కలిసి మళ్లీ మీడియా సెంటర్లోకి వచ్చి మాట్లాడారు. తాము చిరుద్యోగులమని, తమను ఉన్నతాధికారులు వేధిస్తున్నారని మంత్రికి మౌఖికంగా ఫిర్యాదు చేశారు. పని ఒత్తిడి తీవ్రంగా ఉందని, సుదూర ప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వర్తించాల్సి వస్తోందని వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. మీ సమస్యలను రాతపూర్వకంగా పాయింట్ టు పాయింట్ రాసి ఇవ్వాలని, అది తనకు అందిన తర్వాత సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వాళ్లు ఎవరు? ఏమిటి? అనేది పూర్తి వివరాలు తెలియరాలేదు. అందులో ఒకరిద్దరిని పలకరించే ప్రయత్నం చేయగా తాము ఏమీ చెప్పబోమని, తమ నాయకురాలే అన్నీ చెబుతారని బదులిచ్చారు. 'లేదమ్మా.. మీరు ఎవరు? ఏ సమస్య మీద ఇక్కడికి వచ్చారు? మంత్రికి వినతిపత్రం ఏమైనా ఇచ్చారా? అది మీ దగ్గర ఉంటే మాకూ ఇవ్వండి. వార్త రాస్తాం' అని ఒకటికి రెండు సార్లు అడిగినా వాళ్లు సరిగా సమాధానం చెప్పలేదు. పైగా.. వార్త రాయాల్సిన అవసరంలేదని కూడా చెప్పారు. అయితే.. వాళ్లు ఈ విషయం తమ పైఅధికారులకు తెలిస్తే ఇబ్బంది అవుతుందేమోనని భయపడుతున్నట్లు అనిపించింది. దీంతో.. 'పాపం.. కింది స్థాయి ఉద్యోగులు' అని అక్కడ ఉన్న వాళ్లు జాలిపడ్డారు.

## నాగోల్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్



ఎల్బీనగర్,ఆగస్ట్ 8 డీకే చాటింపు :నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ పాల్గొని, దేవాలయ పరిసరాలను పరిశీలించి దేవుని పాత ఫోటోలు తొలగించే ఏర్పాట్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, భక్తుల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించడం జరిగింది. డీసీ సంపత్ కుమార్ , డీఈ సందీప్ గారు, ఏఈ ఉదయ్ కిరణ్ గారు, జవాన్ దర్శన్ మరియు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచేందుకు అవసరమైన చర్యలను నిరంతరం చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను కోరడం జరిగింది.

## ఎస్ఎన్డీపీ పనుల్లో భాగంగా స్ట్రామ్ వాటర్ లైన్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి



ఎల్బీనగర్,ఆగష్టు 8 (డీకే చాటింపు) ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం ఎస్.ఎన్.డీ.పీ. పనుల్లో భాగంగా సాగర్ రింగ్ రోడ్డు వద్ద జరుగుతున్న స్ట్రామ్ వాటర్ లైన్స్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుతం స్ట్రామ్ వాటర్ లైన్స్ పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడం జరిగిందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగర్ రింగ్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న ఈ స్ట్రామ్ వాటర్ లైన్స్ను బైరామల్గూడ చెరువు వద్ద ఇప్పటికే నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రైన్కు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులు సకాలంలో పూర్తయితే వర్షాకాలంలో వరద నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కాలనీలకు శాశ్వత పరిష్కారం లభించి, వరద నీటి సమస్య నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభించే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రోహిణి, ఈ.ఈ. మాధవిలత, నాయకులుగండికోట శ్రీనాథ్, రవి ముదిరాజ్, చంద్రశేఖర్ రెడ్డి, ముద్ద కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో వైభవంగా బోనాల జాతర






నిజామాబాద్ ఆగస్టు 08(డీ కె చాటింపు): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారక రామనగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి అందుల ప్రత్యేక పాఠశాలలో వైభవంగా బోనాల జాతర నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాల జాతర కొనసాగింది. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ భవనం నుండి సమీపంలోని పోలేరమ్మ ఆలయం వరకు బోనాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ బోనాల జాతర కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ జరీనా ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు వివిధ వేషధారణలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసంలో శుక్రవారం చివరి రోజు కావడంతో బోనాల జాతర ఆకట్టుకుంది. ఈ బోనాలకు స్నేహ సొసైటీ కార్యదర్శి మరియు ప్రిన్సిపాల్ ఎస్. సిద్దయ్య మరియు ఎస్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ ఆషాడ మాసంలో బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్నేహ సొసైటీలో గత 2014 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ పండుగగా బోనాలను జరుపుకుంటున్నారని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ .జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం, స్నేహ టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ మేనేజర్ శివ , ఎం అండ్ ఇ విజయ్ , జి ఎన్ ఎం మౌనిక , శివసత్తులు వంశీ ప్రియ, సూచి, లాస్య, మరియు పోతరాజు నరహరి బోనం ఎత్తగా ట్రాన్స్ మహిళలు జరీనా, శ్యామల స్నేహసొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక భేటీ



ఎక్కిరాల కొండల రావు, హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి (డీకే చాటింపు):ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక సమావేశం శనివారం హైదరాబాద్లోని సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్తోపాటు మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మీటింగ్లో ఇరిగేషన్ పనుల పురోగతిపై సమీక్షించారు. వివిధ విభాగాల్లో జరుగుతున్న, పెండింగ్లో ఉన్న పనులపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సమావేశానికి నాలుగు జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. వీరిలో శాసన సభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్, కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఎల్.రమణ తదితరులు ఉన్నారు

## అర్బన్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాబ్ మేళా




నిజామాబాద్ ఆగస్టు 08 (డీ కె చాటింపు):నిజామాబాద్ నగరం లోని శ్రీరామ గార్డెన్లో ఆదివారం నిరుద్యోగ యువతి యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.ఈ మేళా కు వివిధ కంపెనీల నుండి ప్రతి నిధులు హాజరతున్నారు. యువతీ యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని భవిష్యతుకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.జాబ్ మేళా లో పాల్గొనే నిరుద్యోగులను స్థానిక19 వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,3 వ డివిజన్ కార్పొరేటర్ చింత ప్రసూన శ్రీనివాస రెడ్డి మిగతా డివిజన్ల బీజేపీ కార్పొరేటర్ లు సమన్వయం చేస్తారన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ జన్మదిన వేడుకలు





నిజామాబాద్ ఆగస్టు 08 (డీ కే చాటింపు) జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ జన్మదిన వేడుకలను బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడంతో పాటు కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రుద్రూర్ మండల సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట అరుణ్‌కుమార్, సర్పంచ్ కొండల్‌వాడి శంకర్, దిశా కమిటీ సభ్యుడు రాంబాబు, నగేష్, రుద్రూర్ ఉపసర్పంచ్ షేక్ నిస్సార్, జిల్లా కార్యదర్శి పత్తి రాము, మాజీ జడ్పీటీసీ నారోజీ గంగారాం, షేక్ గౌస్, దత్తు, కుర్మాజీ సాయిలు, శానం కపిల్, నాగయ్య, వడ్ల నరేష్, ఇమ్రాన్, పార్వతి ప్రవీణ్, వార్డు సభ్యులు అమంద్ వెంకటేష్, రాజాగౌడ్, కర్రోళ్ల పోశెట్టి, శివ, పోతురాజు లింగం, శివశంకర్, కాసుల ఉమామహేష్, బర్ల గంగాధర్, అక్కపల్లి నాగేందర్, విజయ్‌కాంత్, రాయకూరు ఉపసర్పంచ్ షేక్ జావీద్ పటేల్, ఫుర్ఖన్, గొల్ల పవన్, ఇందూర్ శ్రీనివాస్, దుర్కి సాయికుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ ఎస్ఐ మారయ్య గౌడ్ కి ఆత్మీయ సత్కారం..

### సేవలను కొనియాడిన డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్



మహేశ్వరం, ఆగష్టు 8 (డీకే చాటింపు) సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల బదిలీపై వెళ్తున్న శ్రీ మారయ్య గౌడ్ ని డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ శనివారం సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఆత్మీయంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ గౌడ్, సురేష్ గౌడ్, భార్గవ్ గౌడ్, సన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం, ఆగస్టు,9, 2026

# బీసీ వర్గాలకు ఎట్టకేలకు దక్కిన న్యాయం..!

కీలకతీర్పును వెలువరించిన భారత సుప్రీంకోర్టు.. బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో ఒక పెద్ద అవరోధాన్ని తొలగించింది. క్రీమీలేయర్‌ను అన్వయించే అంశంపై స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు..కొందరు ఉన్నతాధికారుల తప్పుడు వైఖరి కారణంగా ఇరవై రెండు యేళ్లుగా రిజర్వేషన్ల హక్కుకు దూరమైన బీసీ బిడ్డల హక్కులను సగౌరవంగా పునరుద్ధరించింది. కంటికి కనిపించని, న్యాయస్థానాల పరిశీలనకు చిక్కని కుల వివక్ష.. బడుగు వర్గాల అభ్యర్థుల విషయంలో అనేక విధాలుగా అమలవుతున్నది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. క్రీమీలేయర్‌ను నిర్ణయించ డానికి, ఆదాయాన్ని గణించడానికి అనుసరించిన విభిన్న ప్రమాణాలను వివక్షగా పేర్కొన్న సుప్రీంకోర్టు.. ఓబీసీ అభ్యర్థుల క్రీమీలేయర్ స్థితిని నిర్ణయించడానికి తల్లిదండ్రుల ఆదాయమే ఏకైక ప్రమాణం కాదని పేర్కొంది. నాటి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం కారణంగా.. దేశంలోని మెజారిటీ వర్గమైన బీసీలకు (జాతీయ స్థాయిలో ఓబీసీలు) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటిసారిగా రిజర్వేషన్లు దక్కాయి. వెనుకబడిన వర్గాలకు చేయూతను అందించిన పాపానికి వీపీ సింగ్ చివరికి తన ప్రధాన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 1993 నుండి ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినవి. ఆ తర్వాత 2004లో డీఓపీటీ అదే అంశంపై ఒక వివరణ లేఖని విడుదల చేసింది. దీని ద్వారానే.. బీసీల ఉద్యోగావకాశాలను గద్దలు తన్నుకు పోయే కుతంత్రానికి తెర తీయబడింది. 2004 అక్టోబర్ 14న, కేంద్రం జారీ చేసిన లేఖలో.. ఖూజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల విషయంలో.. ఆయా సంస్థలలోని ఉద్యోగుల కేటగిరీలను ప్రభుత్వ సంస్థలలోని పోస్టులతో సమానత్వ మూల్యాంకనం చేయనట్లయితే, ఆదాయ సంపద పరీక్ష ఆధారంగా క్రీమీలేయర్ స్థితిని తప్పనిసరిగా నిర్ణయించాలని గుర్తించింది. వేతనాల నుండి వచ్చే ఆదాయం, ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయాన్ని (జీతాలు మరియు వ్యవసాయ భూమి మినహా) విడిగా అంచనా వేయాలని నిర్దేశించింది. ఇటు వేతన ఆదాయం కానీ.. అటు ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం కానీ.. వరుసగా మూడు సంవత్సరాలు నిర్దేశించిన పరిమితిని మించితే.. వారి పిల్లలు క్రీమీలేయరుగా పరిగణించబడ తారని పేర్కొన్నది. ఈ లేఖ కారణంగా.. క్రీమీలేయర్ నిర్ధారణ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు దక్కిన వెసలుబాటు.. ఖూజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు దక్కకుండా పోయింది. ఆదాయాన్ని లెక్కించేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో జీతపు ఆదాయాన్ని పరి గణనలోకి తీసుకోవద్దన్నారు. అదే పీఎస్‌యూ, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగుల విషయంలో మాత్రం.. జీతపు ఆదాయాన్ని లెక్కించడం మొదలుపెట్టారు.. ఈ భేద భావం.. చాలా మంది బీసీ వర్గాల పిల్లలకు, రిజర్వేషన్ హక్కు దక్కకుండా చేసింది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. వెనుక బడిన వర్గాల వారికి దక్కాల్సిన ప్రయోజనాలను ఓబీసీలలోని సామాజికంగా అభివృద్ధి చెందిన వర్గాలు కైవసం చేసుకోకుండా నిలువరించడం కోసమే క్రీమీలేయర్‌ను మినహాయించడం తప్ప.. అదే సామాజిక వర్గానికి చెందిన సమాన స్థానాల్లో ఉన్న సభ్యుల మధ్య కృత్రిమ వ్యత్యాసాలను సృష్టించడం కాదు. అని స్పష్టీకరించింది. హేతుబద్ధమైన సమర్థన లేకుండా అదే వెనుకబడిన తరగతిలోని ఒక వర్గానికి ప్రతికూలతలు కలిగించే వ్యాఖ్యానాన్ని అవలంబించడం సమానులను అసమానులుగా పరిగణించడమేనని, అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రైవేట్ సంస్థలు, పీఎస్‌యూలు, బ్యాంకుల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు భిన్నంగా పరిగణించడం, దాని ఆధారంగా రిజర్వేషన్ అర్హతను నిర్ణయించడం వివక్షకు సమానం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆఫీస్ మెమోరాండంలో ప్రస్తావించిన అంశాల్లో ఏదైనా అస్పష్టత ఉంటే వివరణ లేఖల ద్వారా ఆ అస్పష్టతను తొలగించవచ్చు తప్ప.. ఆఫీసు మెమోరాండం ద్వారా దాఖలు పడిన హక్కులను ఆ తర్వాత ఇవ్వబడిన వివరణ లేఖ ద్వారా రద్దు పరచడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అంతిమంగా.. సదరు ఓబీసీ అభ్యర్థులను నాన్ క్రీమీ లేయర్‌గా పరిగణించాలని, వారికి దక్కాల్సిన ఉద్యోగాలను.. సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించి మరీ అందించాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అర్హతలు సాధించిన బీసీ అభ్యర్థులు ఉన్నా సరే.. నాట్‌ఫౌండ్ సూటబుల్ అనే నిబంధనను ఉపయోగించి.. బీసీలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను ఖాళీగానే ఉంచుతున్నారు. మరోవైపు మోడీ ప్రభుత్వం లాటరల్ ఎంట్రీ పద్ధతి ద్వారా రిజర్వేషన్ నిబంధనలు పక్కకు నెట్టేసి ఆధిపత్య వర్గాలకు చెందిన అభ్యర్థులతో ఉన్నత స్థానాలను నింపేస్తున్నది.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి:
సెల్: 9603754136 - 7386287837

# సెక్రటేరియెట్ మీడియా సెంటర్ ముచ్చట్లు







**ఎక్కిరాల కొండల రావు, హైదరాబాద్ సచివాలయం ప్రతినిధి (డీకే చాటింపు):** తెలంగాణ లోకల్ నుంచి గ్లోబల్ వరకు వివిధ స్థాయిల్లో పనిచేసే ఎంతో మంది రెగ్యులర్, సోషల్ మీడియా జర్నలిస్టులకి ఆసక్తికరమైన ముచ్చట్లివి. రాజధాని హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయ ఆవరణలో ఉన్న 'సెక్రటేరియెట్ మీడియా సెంటర్'లో నిత్యం చోటుచేసుకునే సీరియస్, సరదా సంఘటనలివి. ఇక్కడ రోజూ పలువురు పాత్రికేయులు వార్తల కోసం ఉదయం నుంచి రాత్రి వరకు గంటల తరబడి వేచిచూస్తుంటారు. టీలు, టిఫిన్లు, లంచ్, స్నాక్స్, డిన్నర్ కూడా ఇక్కడే ఉన్న ఒక ప్రైవేట్ క్యాంటీన్‌లో ముగిస్తుంటారు. బాక్సులు తెచ్చుకున్నవాళ్లు తినటానికి ప్రత్యేకంగా క్యాబిన్ ఉంది. ఇరవై నాలుగు గంటలు ఏసీ సౌకర్యం, నాలుగు (తెలుగు, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ) భాషల్లో వెలువడే పదుల సంఖ్యలోని దిన పత్రికలు, తెలంగాణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ముద్రించే మాస పత్రిక ఈ కేంద్రంలో ఉచితంగా లభిస్తాయి. కాబట్టి దీన్నొక పెద్ద లైబ్రరీలాగా చెప్పుకోవచ్చు. డబ్బులిచ్చి కొందామన్నా కూడా బయట ఎక్కడా దొరకని, మనం అసలు ఇన్నాళ్లూ ఒక్కసారైనా చూసెరగని కొన్ని న్యూస్ పేపర్లు సైతం ఇక్కడ ఉంటాయి. ఒక వార్తను ఏ పత్రికా విలేకరి ఏవిధంగా రాశాడు అనేది వీటిని చూసి విశ్లేషించుకోచ్చు. మనం మిస్ చేసిన న్యూస్‌ను కూడా వాటిలో చూసి తెలుసుకోవచ్చు. అందువల్ల దీన్నొక రిపోర్టర్స్ రిఫరెన్స్ సెంటర్‌లా, స్టడీ సెంటర్‌లా భావించొచ్చు. ఇక్కడ ముఖ్యంగా రెండు డయాస్‌లు (వేదికలు) ఎదురెదురుగా ఉంటాయి. ఒకటి పెద్దది. రెండోది చిన్నది. పెద్ద, ప్రధాన వేదిక మీద మంత్రులు లేదా అధికారులు కూర్చొని ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. దానికి ఆపోజిట్‌లో ఉండే చిన్న వేదిక మీద ఎలక్ట్రానిక్ మీడియావాళ్లు వీడియో, కెమెరా స్టాండ్లతో నిలబడి విలేకరుల సమావేశాన్ని కవర్ (లైవ్ టెలికాస్ట్, రికార్డింగ్) చేస్తారు. మంత్రులు మీడియాని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు పెద్దాఫీసర్లు, ఐ అండ్ పీఆర్ రిపోర్టర్లు, వీడియోగ్రాఫర్లు, ఫొటోగ్రాఫర్లు కూడా వస్తారు. మంత్రుల ప్రెస్ మీట్‌లు అయిపోగానే అందరికీ స్నాక్స్, టీ వంటి మర్యాదలు చేస్తారు. మినిస్టర్స్, అఫిషియల్స్ మీడియా కాన్ఫరెన్స్ నిర్వహిస్తారనే విషయాన్ని ఐ అండ్ పీఆర్ అధికారులు ముందుగానే రిపోర్టర్లకు సమాచారం ఇస్తారు. మంత్రుల పీఆర్‌ఓలు కూడా ఇన్ఫర్మేషన్ షేర్ చేస్తారు. కొద్దిసేపట్లో విలేకరుల సమావేశం ప్రారంభం కాబోతోందనగా ఇక్కడి సిబ్బంది సంబంధిత ఏర్పాట్లు చేస్తారు. డయాస్ మీద ఉన్న న్యూస్ పేపర్లను తొలగించి మైక్ సెట్లను తూడ్చి శుభ్రంగా ఉంచుతారు. మైక్‌లు, స్పీకర్లు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేస్తారు. ప్రత్యక్ష ప్రసారం జరుగుతుండగా మధ్యలో ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు ముందే అన్నీ సరిచూసుకుంటారు. ఫోన్లు, వీడియో కెమెరాల కోసం ఛార్జింగ్ పాయింట్లు సరిపోను సంఖ్యలో ఉన్నాయి. సచివాలయం ఆవరణలో ఉన్న మీడియా సెంటర్ నుంచి అయితే అన్ని టీవీ ఛానళ్లవాళు లైవ్ టెలికాస్ట్ ఇచ్చుకోవచ్చని, సచివాలయం లోపల ఉన్న ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయాలంటే మాత్రం ఐ అండ్ పీఆర్‌వాళ్లకే అనుమతి ఉంటుందని పలువురు వీడియోగ్రాఫర్లు, కెమెరామ్యాన్లు చర్చించుకోవటం వినిపించింది. మంత్రుల ప్రెస్ మీట్లు ఒక్కోసారి చివరి నిమిషంలోనూ క్యాన్సిల్ అవుతుంటాయని, కొన్నిసార్లు లాస్ట్ మినిట్ వరకూ కన్ఫామ్ కావని అంటుంటారు. రోజూ రెగ్యులర్‌గా సెక్రటేరియెట్ మీడియా సెంటర్‌కి వచ్చే విలేకరులు, కెమెరామ్యాన్లు, వీడియోగ్రాఫర్లు అక్కడి పోలీసులతో, అధికారులతో, సిబ్బందితో చాలా సరదాగా ఉంటారు. మంత్రి గారి ప్రెస్ మీట్ ఉందంటే 'మరి.. మాకేమీ లేవా సార్? టీలు, టీఫిన్లు గట్రా..' అంటూ జోక్‌లేస్తుంటారు. దానికి వాళ్లు కూడా నవ్వుతూనే సమాధానం చెబుతారు. ఇలాంటివి వాళ్లకు మామూలే. సెక్రటేరియెట్ మీడియా సెంటర్‌లో మినిస్టర్ల ప్రెస్ మీట్ జరగక దాదాపు నాలుగైదు నెలలు అవుతోందని సహచర విలేకరులు అనుకుంటూ ఉండగా విన్నాను. ఎప్పుడూ ఏసీతో చల్లగా, హాయిగా ఉంటే ఈ మీడియా కేంద్రంలో అప్పుడప్పుడూ హాట్ హాట్ వాతావరణం కూడా నెలకొంటుంది. ముఖ్యంగా వీడియోగ్రాఫర్లు, కెమెరామ్యాన్లు తమ స్టాండ్లను, బ్యాగ్‌లను వేదిక మీద పెట్టుకునే విషయంలో చిన్నపాటి వాగ్వివాదాలకు దిగుతుంటారు. ఎక్కువ టీవీ ఛానళ్లవాళ్లు రావటం వల్ల అక్కడ ప్లేస్ సరిపోక కొన్నిసార్లు అలా జరుగుతోంది. మిగిలిపోయిన మరిన్ని ముచ్చట్లను మరో రోజు చెప్పుకుందాం.

# వ్యాసరచన పోటీల విజేతలకు జాగృతి బహుమతుల పంపిణీ





హైదరాబాద్, (డీకే చాటింపు) జులై నాలుగో ఆదివారం అనగా జులై 26వ తేదీ తల్లిదండ్రుల దినోత్సవంను పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం హయత్ నగర్ మండలంలోని 11 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఈరోజు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వం కుటుంబ వ్యవస్థ పటిష్టతతోటే ముడిపడి ఉందనే ఉద్దేశంతో ఉమ్మడి కుటుంబాల అవసరాన్ని, ఉపయోగాలను వివరిస్తూ 8వ తరగతి విద్యార్థుల మధ్య నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో మొత్తం 584 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలతోపాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చామని జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ తెలియజేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ తన ఉన్నతికై తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు, శ్రమ, ఖర్చు గురించి, తిరిగి వారు పెరిగి ప్రయోజకులైనాక తన తల్లిదండ్రుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకుంటారు అనే అంశాలపై హృద్యంగా, కంటతడి పెట్టించే విధంగా వ్యాసరచనలు చేశారు. అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఇంజాపూర్, హయత్ నగర్, వనస్థలిపురం, సాహెబ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ వైదేహి నగర్, శ్రీ నాగార్జున టాలెంట్ స్కూల్ విజయపురి కాలనీ, శ్రీ వికాస్ మోడల్ హైస్కూల్ సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, నారాయణ కాన్సెప్ట్ స్కూల్ వనస్థలిపురం, సెయింట్ ఆన్స్ హై స్కూల్ శ్రీనివాసపురం కాలనీ, సిద్ధార్థ హై స్కూల్ వనస్థలిపురం, ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ వనస్థలిపురం నుండి మొత్తం 33 మంది విజేతలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వటంతో పాటు ప్రోత్సహించిన పాఠశాలలకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య బంధాలు, అనుబంధాలు, సోదర భావంతో మెలగ వలసిన తోటి మనుషుల మధ్య మానవ సంబంధాలు కొరవడుతున్న నేటి సమాజ పోకడలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని కృతజ్ఞతలు తెలుపుతూ సత్ఫలితాలను ఇచ్చే జాగృతి ప్రతి కార్యక్రమానికి తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉమ్మడి కుటుంబాల వలన తోడు ఉన్నారనే ధైర్యం, సాధించగలమనే పట్టుదల, అనుభవం గడించిన పెద్దల ఆలోచనలు పంచుకోవడం, సర్దుకుపోవడం, ఐకమత్యం లాంటి అనేక ప్రయోజనాలతో పాటు ప్రకృతి వనరులు కూడా పరిమితంగా వాడబడతాయని, కాంక్రీట్ కట్టడాలు తగ్గుతాయని, పర్యావరణ కాలుష్యం కూడా నియంత్రించబడుతుంది అనే సదుద్దేశంతో ఈ మెగా ఈవెంట్ నిర్వహించామని, పాఠశాలల యజమాన్యాల కోరిక మేరకు ఈ పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని భావన శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్యం/ ప్రిన్సిపల్/ప్రధానోపాధ్యాయులు... అరుణ, రమాదేవి, నాగార్జున, దినేష్, స్వదేశీ, వెంకటేశ్వర రెడ్డి, సుధారాణి, భవాని, వసుంధర, వనజ, పార్వతి, విద్యా, వెంకట్రావు, శ్రీనివాస్ తదితరులతో పాటు జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, ఆనబత్తుల సత్యనారాయణ, కె.వి రమణయ్య, వేమారెడ్డి తదితరులు, పాఠశాలల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.... భావన శ్రీనివాస్, చైర్మన్ – జాగృతి అభ్యుదయ సంఘం.

# టీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికులకు, రైతులకు సన్మానం



డీ కే చాటింపు, ప్రతినిధి ఆగస్టు 08,(నిజామాబాద్):జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో నిజామాబాద్ జిల్లాలోనీ సైనికులకు,ఆదర్శ రైతులకు టీ ఏం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం గర్వించ దగ్గ విషయం అని స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య అన్నారు. శనివారం టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ ప్రత్యేక పాఠశాల నిజామాబాద్ తారకరామ నగర్ లో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత దేశ సైనికునిగా 18 సంవత్సరాలు విశేష సేవలు అందించి ఎంతో కృషి చేసిన నల్లగట్ల సత్యనారాయణచార్యను,ఆదర్శ రైతుగా సేవలందించిన ఏ. గంగాధర్ గౌడ్(సాటాపూర్)ను సన్మానించారు.కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దయ్య మాట్లాడుతూ దేశ రక్షణలో అహర్నిశలు సేవలందిస్తున్న సైనికులను ,ఆదర్శ రైతులను సన్మానించడం భావితరాలకు వారి సేవల గురించి తెలియ జేశారు.టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం ఈ సంస్థ ద్వారా ఇంతవరకు 98 మంది రైతులకు 98 సైనికులకు సన్మానించామన్నారు.సమాజంలో దేశభక్తిని పెంపొందించుటకు జై జవాన్,జై కిసాన్ నినాదం స్ఫూర్తితో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమంనిర్వహి స్తున్నామని ఆయన తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో 100 మంది కి సన్మానం చేయాలనే సంకల్పానికి ప్రతి ఒక్కరు ముఖ్యంగా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్,సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్ సహకారం అందించారన్నారు. కార్యక్రమశీ లో స్నేహ సొసైటీ సెక్రెటరీ ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి , రాజేశ్వరి , సోషల్ వర్కర్ చల్ల గంగాధర్ పాల్గొన్నారు.

# వైద్య రంగంలో ఏఐ విప్లవాత్మక మార్పులకు దోహదం నేషనల్ హెల్త్ సమ్మిట్‌లో వైద్య నిపుణుల చర్చ



హైదరాబాద్, ఆగస్టు 8 (డీకే చాటింపు) వైద్య రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) ఒక నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టిస్తోందని నేషనల్ హెల్త్ సమ్మిట్‌లో వక్తలు పేర్కొన్నారు. వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, వేగవంతమైన చికిత్సా విధానాల రూపకల్పన, అధునాతన స్కానింగ్ విశ్లేషణ, రోబోటిక్ సర్జరీ వంటి రంగాల్లో ఏఐ వినియోగం వైద్య సేవల్లో గణనీయమైన మార్పులకు దోహదపడుతోందన్నారు. వైద్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం భవిష్యత్తులో మరిన్ని మార్పులకు దారితీయనుందని పలువురు వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ స్థాయి వైద్య విధానాలు, ఆధునిక చికిత్సా పద్ధతులు, వైద్య రంగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులపై సమగ్రంగా చర్చించారు. వైద్యుల ఆత్మీయ సమ్మేళనంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆరోగ్య రంగంలో వస్తున్న మార్పులపై చర్చావేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లెస్డ్ ఫుల్ డాక్టర్స్, బ్లిస్బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ హరికుమార్ నేతృత్వంలో ఈ సమ్మిట్ జరిగింది. కార్యక్రమానికి మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ టు సీఎంవో అజయ్ మిశ్రా ఐఏఎస్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, సామాజికవేత్త దుండ్ర కుమారస్వామి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ హరికుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైద్య సేవల విస్తరణ, ఆధునిక వైద్య సాంకేతికత, కృత్రిమ మేధ ఆధారిత రోగ నిర్ధారణ, చికిత్సా విధానాల్లో వస్తున్న మార్పులు, భవిష్యత్తులో వైద్య రంగం ఎదుర్కొనే సవాళ్లపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ ఆధారిత సాంకేతికతను వైద్య నిపుణుల అనుభవానికి అనుసంధానం చేస్తే మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రోగ నిర్ధారణలో వేగం, కచ్చితత్వం పెరిగే అవకాశాలున్నాయని చర్చించారు.దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఏఐ వినియోగం అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటే నాణ్యమైన వైద్య సేవలను మరింత విస్తృతంగా అందించవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో పాటు మానవీయ విలువలను కాపాడుతూ వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అజయ్ మిశ్రా మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వేగంగా పెరుగుతోందని, ఏఐ ఆధారిత వైద్య విధానాలు భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. వైద్య నిపుణులు, సాంకేతిక నిపుణులు, ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ఆధునిక వైద్య సేవలను మరింత సమర్థంగా ప్రజలకు చేరువ చేయవచ్చన్నారు.డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ.. ఏఐ వైద్యులకు ప్రత్యామ్నాయం కాదని, వైద్యుల నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేసే శక్తివంతమైన సాధనమని అన్నారు. వైద్య రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులపై వైద్యులు నిరంతరం అవగాహన పెంచుకుంటూ, రోగుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.సమ్మిట్‌లో డాక్టర్ కీర్తన యాదవ్--ఉస్మానియా అనస్తీషియా, దుబాయ్‌కు చెందిన రెటినా సర్జన్ డాక్టర్ నిజాముద్దీన్, కోటి ప్రభుత్వ మెటర్నిటీ అండ్ చిల్డ్రన్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుభాన్, అపోలో ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డాక్టర్ హరికుమార్, న్యూరాలజిస్ట్ డాక్టర్ నిధి, మిసెస్ ఏషియా పసిఫిక్--2017 సుధా జైన్, సినీ నటి సనా తదితరులు పాల్గొన్నారు. వైద్యులు, వైద్య నిపుణులు, సామాజికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు పాల్గొని ఆరోగ్య రంగంలో భవిష్యత్ అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అభిప్రాయాలు వెల్లడించారు. వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ వైద్య నిపుణుల మధ్య పరస్పర అవగాహన, సహకారాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సమ్మిట్‌లు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# సీఈవోకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు..

## హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్.రవి

హనుమకొండ అబ్బు ప్రసాద్ రెడ్డి (డీకే. చాటింపు)హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇన్‌చార్జి కలెక్టర్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల భవనాల పరిస్థితి, ఓటర్లకు ఉన్న దూరం, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య తదితర అంశాలను పరిశీలించి రేషనలైజేషన్ ప్రతిపాదనలపై చర్చించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో భవనాల పరిస్థితి సరిగా లేకపోవడం, ఓటర్లకు దూరభారం తగ్గించడం వంటి కారణాలతో 14 పోలింగ్ కేంద్రాలను సమీపంలోని అనువైన భవనాలకు మార్చేందుకు ప్రతిపాదించారు. అలాగే 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలను సమీపంలోని ఇతర పోలింగ్ కేంద్రాల్లో సర్దుబాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చే ప్రతిపాదనలను కూడా పరిశీలించారు. పరకాల నియోజకవర్గంలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేదా ప్రస్తుత పోలింగ్ కేంద్రాల మార్పుకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని అధికారులు తెలిపారు.
ఈ ప్రతిపాదనలన్నింటినీ క్రోడీకరించి ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించనున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి తెలిపారు. రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా ఓటర్లకు సౌకర్యవంతమైన పోలింగ్ కేంద్రాలు



అందుబాటులోకి రావడంతో పాటు, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఈఆర్వో/ హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ ఎంఆర్వో రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి బి. ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి ఎం.డి.నేహాల్, బీజేపీ నుంచి రావు అమరేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఏఐఎంఐఎం నుంచి సయ్యద్ ఫైజుల్లా, బీఎస్పీ నుంచి అంబాల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో పండుగ సాయన్న

# విగ్రహ ప్రతిష్ఠాపన భూమి పూజ

### -అందరి వాడు పండుగ సాయన్న.. -బహుజన నాయకుడు

### పండుగ సాయన్న సేవలను కొనియాడిన వక్తలు...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం కోటకొండ గ్రామ మత్స్య కార సంఘం గ్రామ అధ్యక్షులు ఎదురింటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం కోటకొండ పెద్ద చెరువు దగ్గర బహుజన నాయకుడు పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ(1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న1860 నుంచి1900 వరకు జీవించి,35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు. దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా,తెలంగాణ రాబిన్‌హుడ్ గా ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్‌ల,అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని,ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి పంచి మంచి పెట్టడం. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను,అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి,తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని,ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు,కరణం పటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించినట్లు తెలిపారు. పండుగ సాయన్న కథను నేటికీ వింటుంటుంటామని ఆయన అందరికీ స్ఫూర్తిదాయకమని అటువంటి గొప్ప వ్యక్తి విగ్రహాలు ప్రతి ఊరిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార సంఘం గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్,ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్,




బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపురి రాములు, బీజేపీ మాజీ ఎంపీటీసీ కెంచే శ్రీనివాసులు,సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి కే. కాశీనాథ్,అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు, ఎడ్ల రాజు,వార్డు సభ్యులు కావలి నరసింహులు, పేరపల్ల రఫీ,భగవాన్ శంకర్, పండుగ ఆయన్నా అభిమానులు చుక్క గోవిందు,కావాలి వెంకటేష్, చర్లపల్లి ఆంజనేయులు,ఎడ్ల కుర్మయ్య,నాగేష్,ఈగలి వెంకటేష్,నరేశ్,విజయ్, లక్ష్మణ్,రాము,నవీన్,జగదీశ్, రమేష్,దత్తు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1.1 లక్షల కోట్లతో

# గౌతమ్ అదానీ సరికొత్త ప్లాన్!

దేశీయ మౌలిక సదుపాయాల (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) రంగంలో దూసుకుపోతున్న పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీ మరో భారీ ప్లాన్ చేశారు. సిమెంట్, రాగి (కాపర్) వ్యాపారాల్లో సత్తా చాటిన అదానీ గ్రూప్.. ఇప్పుడు దేశంలోనే అత్యంత కీలకమైన అల్యూమినియం రంగంలోకి అడుగుపెడుతోంది. దీనికోసం అబుదాబికి చెందిన 'ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ' (ఎఊఅ)తో కలిసి అదానీ గ్రూప్ 50:50 షేర్‌తో ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. ఈ భాగస్వామ్యం కింద ఒడిశాలో ఏకంగా రూ. 1.1 లక్షల కోట్ల (11.5 బిలియన్ డాలర్లు) భారీ పెట్టుబడి పెట్టనున్నారు. భారత మెటల్ రంగా చరిత్రలోనే ఇది అతిపెద్ద ఇన్వెస్ట్‌మెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రస్తుతం భారత అల్యూమినియం మార్కెట్‌పై హిందాల్కో, వేదాంత కంపెనీలదే పూర్తి హవా నడుస్తోంది. దేశీయ మొత్తం ఉత్పత్తిలో 90 శాతానికి పైగా వాటా ఈ రెండు సంస్థలదే. మైనింగ్, రిఫైనరీ, పవర్ ప్లాంట్, లాజిస్టిక్స్ వంటి భారీ నెట్‌వర్క్ అవసరం కాబట్టి ఈ రంగంలో కొత్త ప్లేయర్స్ రావడం అంత సులువు కాదు. కానీ అదానీ గ్రూప్ ఒడిశాలో పూర్తి స్థాయి ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను నిర్మిస్తోంది. ఇందులో ఏటా 40 లక్షల టన్నుల సామర్థ్యం గల అల్యూమినా రిఫైనరీ, 20 లక్షల టన్నుల అల్యూమినియం స్మెల్టర్, 4000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌తో పాటు 10 లక్షల టన్నుల డౌన్‌స్ట్రీమ్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో ఏడాదికి 42 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతుండగా.. అదానీ ప్లాంట్ ద్వారా మరో 20 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి రానుంది. ఈ భాగస్వామ్యం కింద ఒడిశాలో ఏకంగా రూ. 1.1 లక్షల కోట్ల (11.5 బిలియన్ డాలర్లు) భారీ పెట్టుబడి పెట్టనున్నారు. భారత మెటల్ రంగా చరిత్రలోనే ఇది అతిపెద్ద ఇన్వెస్ట్‌మెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రస్తుతం భారత అల్యూమినియం మార్కెట్‌పై హిందాల్కో, వేదాంత కంపెనీలదే పూర్తి హవా నడుస్తోంది. దేశీయ మొత్తం ఉత్పత్తిలో 90 శాతానికి పైగా వాటా ఈ రెండు సంస్థలదే. మైనింగ్,




రిఫైనరీ, పవర్ ప్లాంట్, లాజిస్టిక్స్ వంటి భారీ నెట్‌వర్క్ అవసరం కాబట్టి ఈ రంగంలో కొత్త ప్లేయర్స్ రావడం అంత సులువు కాదు. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తి దేశమైనప్పటికీ, దేశీయ అవసరాల కోసం ఇప్పటికీ దిగుమతులపైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం దేశంలో అల్యూమినియం వినియోగం 55 లక్షల టన్నులుగా ఉండగా.. అది 2030 నాటికి 85 లక్షల టన్నులకు, 2047 నాటికి 2.8 కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచ సగటు ప్రతి వ్యక్తి వినియోగం 8-12 కిలోలు ఉంటే.. భారత్‌లో అది కేవలం 3.4 ? 3.9 కిలోలు మాత్రమే ఉంది. భవిష్యత్తులో వాహనాలు, ఎలక్ట్రిక్ వైర్లు, నిర్మాణ రంగానికి రాబోయే భారీ డిమాండ్‌ను క్యాష్ చేసుకోవడమే తమ లక్ష్యమని కరణ్ అదానీ స్పష్టం చేశారు. అల్యూమినియం తయారీలో అత్యధిక ఖర్చు విద్యుత్ కోసమే అవుతుంది. అదానీ గ్రూప్‌నకు ఇప్పటికే దేశంలో భారీ పవర్ జనరేషన్ పోర్ట్‌ఫోలియో ఉంది.

# అహ్మదాబాద్ బాంబు పేలుళ్ల కేసు..38 మందికి ఉరిశిక్ష

**అహ్మదాబాద్ :** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ ఘోర ఉగ్రవాద దాడికి పాల్పడిన 38 మంది నిందితులకు కింది కోర్టు (ప్రత్యేక న్యాయస్థానం) విధించిన ఉరిశిక్షను హైకోర్టు ధర్మాసనం పూర్తిగా సమర్థిస్తూ ఖరారు చేసింది. అలాగే, మరో 11 మందికి విధించిన యావజ్జీవ కారాగార శిక్షను కోర్టు సమర్థించింది. భారత న్యాయ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో (38 మందికి) మరణశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం. తీర్పుతో పాటు బాధితులకు ఆర్థిక ఉపశమనం కలిగించేలా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పేలుళ్లలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన బాధితులకు రూ. 5 లక్షలు,సాధారణంగా గాయపడిన వారికి రూ. 1 లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలని గుజరాత్ ప్రభుత్వానికి సూచించింది. ఈ నష్టపరిహార ప్రక్రియ మొత్తాన్ని మార్చి 31, 2027 లోగా పూర్తి చేయాలని న్యాయస్థానం గడువు విధించింది. జులై 26, 2008న గుజరాత్‌లోని ప్రముఖ వాణిజ్య నగరం అహ్మదాబాద్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు.

# శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లి అమ్మవారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, తళంబ్రాలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే (వ్యవసాయ శాఖ సలహాదారులు ) పోచారం శ్రీనివాస్ రెడ్డి ,

మహేశ్వరం, ఆగస్టు 8 (డీకే చాటింపు) బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటలకు, ఎన్టీఆర్ నగర్ డివిజన్ లోని, శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లి అమ్మవారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, తళంబ్రాలు సమర్పించడానికి విచేస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బాన్సు వాడ ఎమ్మెల్యే(వ్యవసాయ శాఖ సలహాదారులు ) పోచారం శ్రీనివాస్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి :కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి , టీపీసీసీ మెంబెర్ :దేపా భాస్కర్ రెడ్డి పాల్గొంటున్నారు. కావున డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొనాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి :చిలుక ఉపేందర్ రెడ్డి, ఎన్టీఆర్ నగర్ నగర్ డివిజన్ అధ్యక్షులు :ముప్పిడి లింగస్వామి పిలుపునిచ్చారు..



# పంచ కులాలకు దిక్సూచి కౌలే జగన్నాథం

# విశ్వబ్రాహ్మణ ఓబీసీ ఐక్యవేదికల సభ్యులు

### బెంగళూరులో జరిగిన అఖిల భారత ఓబీసీ 11వ జాతీయ మహాసభ విజయవంతం

హైదరాబాద్, ఆగస్టు8, డీకే చాటింపు: గల్లీ నుండి ఢిల్లీ వరకు ఓబీసీ ఐక్యత నినాదంతో బెంగళూరులో వేలాది మందితో ఘనంగా జరిగిన అఖిల భారత ఓబీసీ 11వ జాతీయ మహాసభ విజయవంతంగా పూర్తయింది. ఈ చారిత్రాత్మక సభకు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తరపున 12 మంది సభ్యులను క్షేమంగా తీసుకెళ్లి, తీసుకొచ్చిన విశ్వ బ్రాహ్మణుల కు స్ఫూర్తి పంచ కులాలకు దిక్సూచి అందరి ఆత్మీయ బంధువు బ్రహ్మశ్రీ కౌలె జగన్నాథం తమ ప్రయాణం నుండి సభ వరకు ఏ లోటు రాకుండా చాలా బాగా చూసుకున్నారు. ఓబీసీ కులాల వారీగా కులగణన, 42% రిజర్వేషన్లు పై స్పష్టమైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించిన అఖిల భారత ఓబిసి జాతీయ కమిటీ సభ్యులందరికీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ కార్యవర్గ బృంద కమిటీకి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జాజుల శ్రీనివాస్ ఎజెండాలో భాగంగా 1.



50% రిజర్వేషన్ సీలింగ్ రద్దుజనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు 2. ఓబీసీఐక్యతతో మన హక్కుల సాధన ఇంతటి గొప్ప కార్యక్రమంలో భాగం చేసినందుకుతరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇండ్లు.. 7340 దరఖాస్తులు.. 35125




**ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు మామూలు స్పందన**
**మరో రెండు రోజుల్లో ముగియనున్న గడువు**
**ఆగస్టు 20 తర్వాత లాటరీ..**
**ఏడాదిలోగా లబ్ధిదారులకు అందచేత**
**హౌజింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతం వెల్లడి**

ఎక్కిరాల కొండల రావు,
హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి (డీకే చాటింపు):

హైదరాబాద్‌లోని క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా నిర్మించనున్న ఫ్లాట్లకు దరఖాస్తులు సాధారణ సంఖ్యలోనే వస్తున్నాయి. 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7,340 ఇండ్లకు ఇప్పటిదాక (శనివారం నాటికి) 35,125 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అప్లై చేసేందుకు గడువు మరో రెండు రోజుల్లో (10వ తేదీ వరకు) ముగియ నుంది. ఈ వివరాలను హౌజింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వీపీ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ తర్వాత లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.
ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. ఒక వైపు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తూనే మరోవైపు ఇండ్ల కేటాయింపు, నిర్మాణాల కార్యాచరణపైనా హౌజింగ్ బోర్డ్ చర్యలు తీసుకుంటోంది. నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియను చేపట్టింది. నియోజకవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఖైరతాబాద్ 4394, అంబర్‌పేట 2357, బహదూర్‌పుర 1135, ఇబ్రహీంపట్నం 749, కూకట్‌పల్లి 5233, కార్వాన్ 1574, మహేశ్వరం 471, మలక్‌పేట 2846, మల్కాజిగిరి 1033, మేడ్చల్ 1153, నాంపల్లి 3613, సనత్ నగర్ 1046, కుత్బుల్లాపూర్ 4121, రాజేంద్రనగర్ 1496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 1374, శేరిలింగంపల్లి 2530 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు సంబంధించిన సందేహాలను తీర్చుకోడానికి కాల్ సెంటర్ ఫోన్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని వైస్ ఛైర్మన్ ఆ ప్రకటనలో సూచించారు.

# ఆ యాప్ వల్లే నేను గెలిచాను: ట్రంప్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తన ఘనవిజయానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'టిక్‌టాక్' ఎంతగానో దోహదపడిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా యాజమాన్యంలోని ఈ యాప్ వల్ల జాతీయ భద్రతకు ముప్పు ఉందంటూ వాషింగ్టన్ రాజకీయ వర్గాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఈ ప్లాట్‌ఫామ్‌లో తనకు ఉన్న ఆదరణే దాని ప్రభావానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో పిల్లల కోసం 'ట్రంప్ అకౌంట్స్' పథకాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ట్రంప్.. టిక్‌టాక్‌లో అత్యధిక ఫాలోవర్లు ఉన్న ఏకైక రాజకీయ నాయకుడిని తానేనని చెప్పుకొచ్చారు. అమెరికాలో టిక్‌టాక్ భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? దీనిని అమెరికన్ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయాలా? అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ స్పందించారు. "టిక్‌టాక్‌లోనేనే అందరికంటే చాలా ముందున్నాను. నిజం చెప్పాలంటే.. ఈ యాప్ వల్లే నేను ఎన్నికల్లో ఏకపక్షంగా ఘనవిజయం సాధించానని భావిస్తున్నాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చైనా యాజమాన్యం కారణంగా ఈ యాప్ వల్ల గూఢచర్య ముప్పు పొంచి ఉందంటూ ఒక టీవీ షోలో చర్చించడాన్ని తాను చూశానని చెప్పారు. పాలసీ మేకర్లు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ఆయన అంగీకరించారు. అయితే, ఆ వాదనను తోసిపుచ్చుతూ.. "ఒకవేళ ఈ యాప్ అంతగా ప్రభావితం చేయగలిగితే.. నేను దేశాన్ని ప్రేమిస్తున్నానని, దేశం కోసం ఎన్నో పనులు చేయబోతున్నానని ఇందులో చెబుతున్నాను కదా" అని ట్రంప్ పేర్కొన్నారు.

# టర్కీలో నాటో వ్యతిరేక నిరసనలు...

టర్కీ రాజధాని అంకారాలో మంగళ, బుధ వారాలలో నాటో శిఖరాగ్ర సదస్సు జరగనున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ (టీకేపీ) నేతృత్వంలో ఆదివారం నిరసన ప్రదర్శన జరిగింది. వంద మందికి పైగా ప్రదర్శకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని టీకేపీ తెలిపింది. నాటో సదస్సుకు 32 టర్కీ మిత్రదేశాల నాయకులు, నాటో భాగస్వామ్య దేశాల అధికారులు హాజరవుతారు. సమావేశాలను పురస్కరించుకొని రాజధాని అంకారాలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శనలను నిషేధించారు. పలు ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. రహదారులు మూసివేశారు. భద్రతా వలయాలను ఛేదించుకొని ప్రధాన కిజిలే స్క్వేర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించామని టీకేపీ ఓ ప్రకటనలో తెలియజేసింది. 'హంతకుడా నాటో దేశం విడిచిపో', 'నాటోకు ప్రవేశం లేదు' వంటి నినాదాలతో కిజిల్ స్క్వేర్ మార్మోగిపోయింది. ప్రదర్శకులు జెండాలు చేతపట్టుకొని భారీగా తరలి వచ్చారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలను




ప్రయోగించారు. టీకేపీ ఆధ్వర్యంలో ఇస్తాంబుల్‌లోని తక్సిమ్ స్క్వేర్ నుంచి డోల్మాబాహే వరకూ మరో ప్రదర్శన జరిగింది.

# జెన్ జీ టచ్ లో జనసేన

**కాకినాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్ జీ యువత కేంద్రంగా రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీని సైతం అదే ఆధునిక స్థాయిలో తీర్చిదిద్దాలని పవన్ గట్టిగా భావిస్తున్నారు. కేవలం పాత పద్ధతుల్లో కాకుండా మారుతున్న టెక్నాలజీ, సోషల్ మీడియా, సరికొత్త ఆలోచన విధానాలకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని మార్పులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర అధికార ప్రతినిధుల కమిటీని రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 మంది నాయకులను వారి బాధ్యతల నుంచి తప్పించారు. నూతన నియామకాలు పూర్తి అయ్యే వరకు టీవీ డిబేట్లు, మీడియా సమావేశాలలో ఎవరూ పాల్గొనవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ సంస్థాగత ప్రక్షాళన దిశగా ఈ నిర్ణయం చాలా కీలకమైన అడుగుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ సమూల మార్పులు చేపడుతున్నారు. ఇప్పటికే ప్రకాశం అలాగే నెల్లూరు జిల్లాల కమిటీలను రద్దు చేసిన అధినాయకత్వం, పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా కొత్త కమిటీల బాధ్యతలను క్షేత్రస్థాయి క్యాడర్ కు అప్పగిస్తోంది. ఈ వరుస నిర్ణయాల కొనసాగింపుగానే ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికార ప్రతినిధుల కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 మంది అధికార ప్రతినిధుల బాధ్యతలను హైకమాండ్ ఉపసంహరించుకుంది. కొత్త కమిటీల నియామకం జరిగే వరకు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకూడదని కఠిన నిబంధనలు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి పార్టీని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడమే ఈ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయి నుంచి నాయకులను చురుగ్గా ఉంచడానికి ఈ కఠినమైన నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడతాయని పార్టీ భావిస్తోంది.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి యువతకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వస్తున్నారు పవన్ కళ్యాణ్. అయితే ప్రస్తుత జెన్ జీ ట్రెండ్‌కి తగినట్లుగా పోరాటాలకు సిద్ధంగా ఉండే నాయకత్వాన్ని తయారు చేయాలని కోరుకుంటున్నారు. కొత్త తరపు గొంతుక పార్టీలో స్పష్టంగా వినిపించాలనే లక్ష్యంతో ఈసారి మరింత ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడ్డ ఆయన కొత్త కమిటీల నియామకం పై సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. ఈసారి కేవలం రాజకీయ నాయకులే కాకుండా చదువుకున్న విద్యాధికులతో పాటు ఐటీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి తగిన స్థానం కల్పించడం ద్వారా ప్రజల్లోకి బలమైన సంకేతాలు పంపాలని చూస్తున్నారు. వచ్చే నెలలో ఈ కొత్త కమిటీల పూర్తి జాబితాను అధికారికంగా ప్రకటించే




అవకాశం ఉంది. యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా పార్టీ భవిష్యత్తును మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి.దేశ రాజకీయాలను ఇటీవల కాలంలో జెన్ జీ తరహా ఉద్యమాలు ఒక కుదుపు కుదిపేశాయి. ఆ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీలో యువతతో పాటు చదువుకున్న టెక్కీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలని సమాచారం అందుతోంది. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన నిపుణులు, సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉన్న యువ నాయకులను ప్రోత్సహించి కీలక బాధ్యతలు అప్పగించాలని ఆలోచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడమే ఈ కొత్త కమిటీల ప్రత్యేకతగా నిలవనుంది. కేవలం సాంప్రదాయ ధోరణులకు పరిమితం కాకుండా నేటి డిజిటల్ యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులు అవుతారని, రాబోయే ఎన్నికలలో ఇది పార్టీ విజయానికి ప్రధాన భూమిక పోషిస్తుందని అంతా భావిస్తున్నారు.మార్పు అనేది ఎప్పుడూ ఒక మంచి పరిణామం అని నమ్మే పవన్ కళ్యాణ్, జనసేన పార్టీలో చేస్తున్న ఈ ప్రక్షాళన భవిష్యత్తు రాజకీయాలకు ఒక దిక్సూచి కానుంది. టెక్నాలజీ యుగంలో దూసుకుపోతున్న నేటి తరానికి తగినట్లుగా పార్టీ యంత్రాంగాన్ని సంస్కరించడం ద్వారా సమాజంలో సరికొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతున్నారు. అనుభవజ్ఞులైన సీనియర్ల మార్గదర్శకత్వంలోనే ఉంటూనే, నిర్ణయాలు తీసుకునే అధికారంలో యువతకు పెద్దపీట వేయడం ఈ కొత్త కమిటీల ప్రధాన ఉద్దేశం. రాబోయే కాలంలో జరగబోయే ప్రతి ఎన్నికను సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభుత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. త్వరలో ప్రకటించబోయే కొత్త రాష్ట్ర కమిటీ జాబితా రాజకీయ వర్గాలలో పెను మార్పులకు కారణం కానుంది. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాలు పార్టీని ఏ విధంగా విజయతీరాలకు చేర్చుతాయనేది వేచి చూడాలి. ఏది ఏమైనా ఈ నిర్ణయం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మళ్లీ వల్లభనేనికి కోర్టు తిప్పలు

**విజయవాడ,** : గన్నవరం నియోజకవర్గ రాజకీయాల్లో మట్టి దోపిడీ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బహిర్గతం చేయడం పెద్ద చర్చకు దారితీసింది. పోలవరం కుడి కాలువ మట్టి తవ్వకాలు, ప్రభుత్వ పనుల కాంట్రాక్టులలో సాగిన అవినీతిని ఆయన బయటపెట్టారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాలనలో జరిగిన ఈ దోపిడీపై విజిలెన్స్ నివేదికలు కూడా స్పష్టమైన నిజాలు వెల్లడించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన సహజ వనరులను తరలించారని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గ ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతతోనే తాను ఈ నిజాలను బయటపెట్టానని యార్లగడ్డ గట్టిగా చెబుతున్నారు. ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో పెను మార్పులకు కారణం అవుతున్నాయి.అక్రమాలు బయటపడతాయనే భయంతో మాజీ ఎమ్మెల్యే వంశీ లీగల్ నోటీసుల మార్గాన్ని ఎంచుకున్నారు. తన పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ ఆయన పంపుతున్న నోటీసులు కేవలం భయపెట్టే ప్రయత్నాలని కూటమి శ్రేణులు మండిపడుతున్నాయి. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన అరాచకాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయాక చట్టపరమైన ముసుగులో తప్పించుకోవాలని చూడటం సరికాదని విమర్శకులు అభిప్రాయపడుతున్నాయి. కోర్టుల ద్వారా భయపెట్టి నోరు మూయించవచ్చనే ఆలోచన కేవలం భ్రమేనని స్థానిక నాయకులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం మాజీ ఎమ్మెల్యే రాజకీయ బలహీనతను స్పష్టంగా బయటపెడుతోంది.బెదిరింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధైర్యంగా ప్రకటిస్తున్నారు. చట్టబద్ధంగా ఏ వేదికపైనైనా ఈ దోపిడీని నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు. కోర్టులకు వెళ్తే అసలు నిజాలు, మట్టి తవ్వకాలకు సంబంధించిన పక్కా ఆధారాలన్నీ బయటకు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించింది నియోజకవర్గాన్ని ప్రక్షాళన చేయడానికే తప్ప ఇలాంటి లీగల్ నోటీసులకు భయపడటానికి కాదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకోవడానికి సిద్ధంగా ఉ



న్నామని చెప్పడం ద్వారా ఆయన తన పట్టును నిరూపించుకుంటున్నారు. ఈ రాజకీయ పోరు రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.గన్నవరం నియోజకవర్గ ప్రజలు గత ఐదేళ్ల పాలనలో జరిగిన అన్యాయాలను నిశితంగా గమనించారు. విమానాశ్రయం పరిసరాల్లో జరిగిన పనులలోనూ భారీ అవకతవకలు జరిగాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాయల్టీ చెల్లించకుండా తరలించిన వేలాది ట్రక్కుల మట్టి లారీలు రోడ్లను ధ్వంసం చేశాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. యువత ఈ విషయాలను సోషల్ మీడియా వేదికగా విశ్లేషిస్తూ నిలదీస్తున్నారు. పాత తప్పులను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులు పంపడం పట్ల ప్రజల్లో వ్యంగ్యమైన చర్చ నడుస్తోంది. అభివృద్ధిని విస్మరించి కేవలం అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టడం వల్లే నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని యువత భావిస్తున్నారు. ఈ పరిణామాలు రాబోయే రాజకీయ సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.మొత్తానికి గన్నవరం రాజకీయం ప్రస్తుతం అత్యంత రసవత్తరమైన దశకు చేరుకుంది. యార్లగడ్డ వెంకట్రావు దూకుడు వల్ల వంశీ వర్గంలో తీవ్ర ఆందోళన నెలకొంది. అవినీతిని అంతం చేసే వరకు విశ్రమించేది లేదనే సంకేతాలను ప్రస్తుత నాయకత్వం బలంగా ఇస్తోంది. సోషల్ మీడియా ట్రెండ్స్ ప్రకారం చూస్తే ఈ వివాదం ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రజలు కూడా నిజాలు ఎటువైపు ఉన్నాయో స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు. రానున్న కాలంలో ఈ పోరు కోర్టుల ద్వారా ఏ మలుపు తిరుగుతుందో చూడాలి. గన్నవరం అభివృద్ధి సాధించాలంటే ఇలాంటి అక్రమాలపై నిరంతరం నిఘా అవసరమని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# కంచుకోటలో సవాళ్లు..!



**అనంతపురం,** : ఉమ్మడి అనంతపురం జిల్లా ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కి కంచు కోటగా గుర్తింపు పొందింది. రాజకీయ పరిస్థితులు ఎలా మారినా ఈ ప్రాంతంలో పార్టీ తన ప్రభావాన్ని నిలబెట్టుకుంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసినప్పటికీ, హిందూపురం , ఉరవకొండ వంటి నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపు సాధించింది. 2024 ఎన్నికల్లో కూడా జిల్లా వ్యాప్తంగా పార్టీ మరింత బలపడింది. అయితే ఇప్పుడు జిల్లాలో పార్టీ నాయకత్వం ఆశించినంత చురుకుగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఇటీవల రాజకీయ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదని కార్యకర్తల మధ్య చర్చ జరుగుతోంది. మంత్రి పదవులు లేదా ఇతర కీలక బాధ్యతలు ఆశించిన కొందరికి అవి దక్కకపోవడం, నామినేటెడ్ పోస్టుల భర్తీలో జాప్యం జరగడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణమయ్యాయనే ప్రచారం ఉంది. అధికారంలో ఉన్నప్పటికీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగకపోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వం తమ తమ వర్గాలకే పరిమితమవుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో పార్టీ కార్యక్రమాలు ఒకే దిశగా సాగడం లేదని పరిశీలకులు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం బలహీనంగా ఉండటం వల్ల కేడర్‌లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తోందని స్థానికంగా చర్చ జరుగుతోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన ఇంటింటికీ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో అమలు చేయడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ , కాల్వ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం కొంత చురుకుగా సాగుతున్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆశించిన వేగం కనిపించడం లేదని పార్టీ వర్గాలే అంటున్నాయి.చాలా చోట్ల ఇంటింటికీ కార్యక్రమం కంటే సమావేశాలు, సమన్వయ చర్చలు, కార్యకర్తల నియామకాలపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ప్రజల్లో పార్టీ కార్యక్రమాల ప్రభావం తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది సీనియర్ నాయకులు ఉండటం కూడా సమన్వయానికి సవాలుగా మారిందని అంటున్నారు. ప్రతి నాయకుడు తన రాజకీయ ప్రాధాన్యతను నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో ఉండటంతో కొన్ని చోట్ల అంతర్గత పోటీ పెరిగినట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల మధ్య అభిప్రాయ భేదాలు కూడా అప్పుడప్పుడు బయటపడుతున్నాయని సమాచారం.ముఖ్యంగా తాడిపత్రి, హిందూపురం , పెనుకొండ వంటి కీలక నియోజకవర్గాల్లో స్థానిక రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఈ పరిస్థితులను పార్టీ అధిష్ఠానం సమయానికి చక్కదిద్ది, నాయకత్వం మరియు కేడర్‌ను ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే జిల్లా స్థాయిలో పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రస్తుతం నాయకుల మధ్య సమన్వయం పెంచడం, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడం టీడీపీకి అత్యంత కీలకమైన అంశంగా మారింది.

# పోతిన మహేష్ దారెటు...




**విజయవాడ,** : పోతిన మహేష్ ప్రస్తుతం వైసీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న యువ నాయకుడు. విజయవాడ రాజకీయాల్లో ఎదగాలని ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఆయనకు మంచి పట్టు ఉంది. జనసేన పార్టీ ద్వారా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. పవన్ కల్యాణ్ వీరాభిమానిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన రాజకీయ భవితవ్యం సంకటంలో పడింది. గత ఎన్నికలలో పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆశించారు. కూటమి పొత్తులో భాగంగా ఈ స్థానం బీజేపీకి కేటాయించారు. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. జనసేన పార్టీ వీడి వైసీపీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ ఆయనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. భవిష్యత్తు రాజకీయాలపై ఆయన మదనపడుతున్నారు.విజయవాడ పశ్చిమ సీటుపై పోతిన మహేష్ భారీ ఆశలు పెట్టుకున్నారు. గడచిన ఎన్నికలలో టికెట్ రాలేదు. ఇప్పుడు కూడా అదే సీటు కోరుకుంటున్నారు. అయితే వైసీపీలోనూ బలమైన నాయకులు ఉన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మళ్లీ అదే స్థానం ఆశిస్తున్నారు. దీంతో పోతిన మహేష్ పరిస్థితి క్లిష్టంగా మారింది. పార్టీ అధిష్టానం ఆయనకు గుంటూరు పార్లమెంట్ బాధ్యతలు అప్పగించింది. ఆ బాధ్యతల పట్ల ఆయన పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తనకు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పదవి కావాలని కోరుతున్నారు. పార్టీ పెద్దలు ఆయన డిమాండ్ పట్టించుకోవడం లేదు. సొంత పార్టీలో తగిన గుర్తింపు లభించక సతమతమవుతున్నారు.వైసీపీలో తగిన ప్రాధాన్యం దక్కకపోవడంతో జనసేన నుంచి సంకేతాలు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోతిన కోసం జనసేన తలుపులు తెరిచే ఉన్నాయని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఆయనను తిరిగి పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే గతంలో పవన్ కల్యాణ్ కుటుంబంపై పోతిన తీవ్ర విమర్శలు చేశారు. ఈ పరిణామం జనసేనలోని కొందరికి నచ్చడం లేదు. ఆయనను మళ్లీ పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నారు. పార్టీలో ఆయనకు స్థానం దక్కడం కష్టమని కొందరు నేతలు భావిస్తున్నారు. ఈ రాజకీయ పరిణామాలు ఆయనను తీవ్ర గందరగోళంలో నెట్టేశాయి.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గమనిస్తే పోతిన మహేష్ అడకత్తెరలో చెక్కపడ్డ చందంగా మారారు. వైసీపీలో ఉంటే పశ్చిమ సీటు దక్కేలా లేదు. జనసేనకు వెళితే గత విమర్శల కారణంగా వ్యతిరేకత ఎదురవుతోంది. రెండు పార్టీల మధ్య నలిగిపోతున్న ఆయన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విజయవాడ రాజకీయాల్లో తన స్థానం సుస్థిరం చేసుకోవాలని ఆయన తపన పడుతున్నారు. కానీ పరిస్థితులు ఆయనకు అనుకూలంగా మారడం లేదు. అనుచరులు మాత్రం ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే మరింత నష్టపోవాల్సి వస్తుంది.రాజకీయ ప్రయోజనాలు నెరవేరక పోవడంతో పోతిన మహేష్ తీవ్ర మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ప్రత్యర్థుల వ్యూహాల కారణంగా ఆయన నియోజకవర్గంలో ఇబ్బంది పడుతున్నారు. ప్రజల్లోకి వెళ్దామంటే స్పష్టమైన హామీలు కరువయ్యాయి. భవిష్యత్తు కార్యాచరణపై సన్నిహితులతో చర్చిస్తున్నారు. ఏ పార్టీలో కొనసాగాలనేదానిపై త్వరలోనే స్పష్టత ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విజయవాడ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ తరుణంలో ఆయన ఎలాంటి అడుగులు వేస్తారో చూడాలి. మొత్తంగా ఆయన రాజకీయం అత్యంత కీలకమైన మలుపు తిరిగింది.

# టీటీడీ ఫేక్ వెబ్‌సైట్ కలకలం..!?

తిరుమల: కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి దర్శనం కోసం వేచి చూసే అమాయక భక్తులను టార్గెట్ చేస్తూ సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. తిరుమల తిరుపతి దేవస్థానం పేరుతో సరికొత్తగా ఒక నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. 'బిబిటటవలజీబబిష్ట్రజీనిజీఎ.నీనిశ్రీతినివ' అనే పేరుతో చలామణి అవుతున్న ఈ నకిలీ వెబ్‌సైట్ వ్యవహారం ప్రస్తుతం భక్తులలో తీవ్ర కలకలం రేపుతోంది. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ఏ విధంగా ఉంటుందో, అచ్చం అదే తరహా డిజైన్, రంగులు మరియు ఫోటోలను ఉపయోగించి సైబర్ కేటుగాళ్లు ఈ నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించడం గమనార్హం.ఈ నకిలీ వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం , వివిధ రకాల సేవా టికెట్లు మరియు తిరుమలలో వసతి గదుల బుకింగ్స్ పేరుతో భక్తులను నమ్మించి మోసగించడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారు. టీటీడీ అధికారిక కోటా విడుదల కాని సమయంలో కూడా ఈ సైట్‌లో టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తుల నుండి భారీగా డబ్బులు వసూలు చేసేందుకు వల విసిరారు. ఇంటర్నెట్‌లో నిజమైన సైట్ ఏదో తెలియక చాలా మంది భక్తులు ఈ ఫేక్ లింక్‌లను క్లిక్ చేసి తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను నమోదు చేసి మోసపోయే ప్రమాదంలో పడ్డారు.ఈ నకిలీ వెబ్‌సైట్ ఉదంతంపై తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు



తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్లను భక్తులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ లింక్‌ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శ్రీవారి దర్శన టికెట్లు, లడ్డూలు లేదా వసతి గదుల బుకింగ్ కోసం కేవలం అధికారిక వెబ్‌సైట్ అయిన 'బిబిట వలజీ బబిష్ట్రజీనిజీఎబ.జీజూ.ణనీల.తిని' లేదా అధికారిక మొబైల్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. ఈ నకిలీ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# పరారీలో వైసీపీ నేతలు

**ఏలూరు, గుంటూరు,** : ఆంధ్రప్రదేశ్‌లో చట్టం తన పని తాను చేసుకుపోతుంటే.. వైఎస్సార్‌సీపీ నేతలలో కనిపిస్తున్న భయం, ఆందోళన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి కేసులు మూటగట్టుకున్న నాయకులు.. ఇప్పుడు విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక చాంతాడంత పొడవునా పరారీలో ఉంటున్నారు. ఎక్కువ మంది కొత్త కేసుల్లోనే ఇరుక్కుంటున్నారు. కనిపించకుండా పోతున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు మద్యం రవాణా టెండర్ల అక్రమాల కేసులో సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ రాక తీవ్ర షాక్ తగలడం, చింతాడ రవికుమార్, గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా వంటి వారు ఎక్కడ ఉన్నారో తెలియక అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం ఈ సిరీస్‌లో తాజా పరిణామాలు. తమ్మినేని వంటి కొందరు నేతలు అత్యంత ప్రయాస పడి మధ్యంతర బెయిల్ తెచ్చుకుంటుంటే.. మిగిలిన వారంతా పోలీసుల భయంతో దిక్కుతోచని స్థితిలో నక్కి నక్కి బతుకుతున్నారు.అసలు ఇక్కడ విచిత్రమేమిటంటే.. పోలీసులు వీరిని అరెస్ట్ చేయడానికి పెద్దగా ప్రత్యేక వేట ఏమీ సాగించడం లేదు. అయినప్పటికీ, తమ అక్రమాలు ఎక్కడ వెలుగులోకి వస్తాయోనన్న భయంతో ఫోన్లు కూడా వాడకుండా, రహస్య స్థావరాల్లో దాక్కుంటూ నేతలే సొంతంగా నరకం అనుభవిస్తున్నారు. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో ఫోన్ లేకుండా, పరివారానికి దూరంగా, నిరంతరం పోలీసుల సైరన్ వినపడితే ఉలిక్కిపడుతూ అజ్ఞాతంలో గడపడం ఏ రాజకీయ నాయకుడికైనా తీవ్రమైన మానసిక వేదన. ముందస్తు బెయిల్ ఇప్పించాలంటూ కోర్టుల చుట్టూ లాయర్లతో పిటిషన్లు వేయిస్తూ, రోజులు లెక్కిస్తూ బతకడం కంటే పెద్ద శిక్ష మరొకటి ఉండదు.వైసీపీ నాయకత్వం గానీ, ఈ పరారీలో ఉన్న నేతలు గానీ అర్థం చేసుకోవాల్సిన ప్రధానమైన అంశం ఒకటుంది. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో నిందితులు ఎంతకాలం పారిపోగలరు? ఎక్కడో ఒకచోట ఫోన్ వాడినా, డిజిటల్



ట్రాన్సాక్షన్ చేసినా లేదా మూడో వ్యక్తితో మాట్లాడినా పోలీసులు సులభంగా ట్రాప్ చేయగలరు. పోలీసులకు పట్టుబడకుండా శాశ్వతంగా తప్పించుకోవడం అసాధ్యమనే విషయాన్ని గుర్తించకుండా, కోర్టులు ముందస్తు బెయిల్ ఇచ్చే వరకు అజ్ఞాతంలో ఉంటామనడం కేవలం స్వయంకృతాపరాధమే.నిజానికి చట్టాన్ని గౌరవించి ధైర్యంగా వెళ్లి పోలీసుల ముందు లొంగిపోతే .. మహా అయితే రిమాండ్‌కు పంపి జైలులో పెడతారు. కేసు తీవ్రతను బట్టి వారం లేదా పది రోజుల్లో సాధారణ బెయిల్ వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఆ చట్టపరమైన మార్గాన్ని వదిలేసి, రోజూ అరెస్ట్ అవుతామేమోనన్న భయంతో ముళ్ల కంచె మీద గుడ్డ వేసుకున్నట్లు పరారీలో రోజులు గడపడం వ్యూహాత్మకంగా పెద్ద పొరపాటు. ఒకవైపు సుప్రీంకోర్టు కూడా తీవ్రమైన ఆరోపణలు, ఆర్థిక నేరాలు ఉన్న కేసుల్లో కస్టడీ విచారణ అవసరమని స్పష్టం చేస్తూ ముందస్తు బెయిళ్లను తిరస్కరిస్తోంది. ఈ పరిణామాలైనా వైసీపీ నేతలకు కళ్లు తెర్పించాలి. గతం చేసిన తప్పులకు భయపడి అడవుల్లోనో, పక్క రాష్ట్రాల్లోనో నక్కి నక్కి బతికే కన్నా.. చట్టం ముందు హాజరై, లొంగిపోయి న్యాయపోరాటం చేయడమే రాజకీయ నాయకులకు, వారి భవిష్యత్తుకు శ్రేయస్కరం. అది వారు అర్థం చేసుకోలేకపోతున్నారు

# పవన్ ట్రాప్ లో జగన్



**నెల్లూరు,** : రాజకీయాలు ఇలానే ఉండాలని లేదు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు అనరు. చాణక్య నీతి ఆధారంగా రాజకీయాలు సాగుతూ ఉంటాయి. రాజకీయం అంటేనే పరమపద సోపానం లాంటిది. నిచ్చెనలు.. పాములు.. ఇలా చాలా ఉంటాయి. ఇందులో తెలివిగా వ్యవహరించిన వారు మాత్రమే పరమపద సోపానంలో విజయం సాధించగలుగుతారు.గతంలో ఏపీ రాజకీయాలలో వైసీపీ అధినేత రకరకాల చక్రవ్యూహాలు రచించేవారు. ఆయన వెంట నాడు విజయసాయిరెడ్డి.. వంటి నాయకులు ఉండేవారు. వారు తమ బుర్రకు పదును పెట్టి ఆలోచనలు చేసేవారు. వాటిని జనంలోకి తీసుకెళ్లేవారు జగన్. తద్వారా నాడు టిడిపి ప్రభుత్వానికి.. జనసేన పార్టీకి ఇబ్బందికరమైన వాతావరణం కలిగించేవారు. జగన్ వేసిన ఉచ్చులలో ప్రధానంగా వారు చిక్కుకునేవారు. 2019 ఎన్నికల్లో జరిగింది అదే. అందువల్లే జగన్ ఏకపక్షంగా అధికారంలోకి రాగలిగారు.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. టిడిపి తరఫున మహాసేన రాజేష్ సోషల్ మీడియాలో గట్టిగా మాట్లాడేవారు. నాడు మహాసేన రాజేష్ పవన్ కళ్యాణ్.. జగన్ ను విమర్శించేవారు. చంద్రబాబును ఒక్క మాట కూడా అనేవారు కాదు. ఇటీవలి ప్రశ్న రావణ్ కూడా ఏపీ సీఎం, ఐటీ మంత్రిని ఒక్క మాట అనలేదు. కేవలం పవన్ కళ్యాణ్ మీద మాత్రమే దాడి చేసేవారు. ఇష్టానుసారంగా మాట్లాడేవారు. జడ శ్రావణ్ కూడా జన సేన అధినేత ను టార్గెట్ చేసుకొని విమర్శించేవారు.. అయితే ఎన్నడూ కూడా ఏపీ సీఎం, ఆయన కుమారుడిని విమర్శించే వారు కాదు.రావణ్.. జడ శ్రావణ్ వ్యవహార శైలి రోజురోజుకు దారుణంగా మారుతున్న నేపథ్యంలో..పవన్ కళ్యాణ్ పై. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. జనసేన నాయకులకు కడుపు రగిలిపోయింది. పవన్ కళ్యాణ్ నుంచి ఆదేశాలు రావడంతో వారు కేసులు పెట్టడం మొదలుపెట్టారు. ఫలితంగా పోలీసులు కేసులు కట్టి రావణ్ మీద చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. ఒకరకంగా పోలీసులకు అరెస్ట్ చేసే పరిస్థితి మాత్రమే కల్పించి.. తాను ఏంటో నిరూపించుకున్నారు పవన్. ఈ విషయంలో టిడిపికి కూడా పవన్ కళ్యాణ్ మాటకు ఊ కొట్టడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.పవన్ కళ్యాణ్ గట్టిగా నిలబడడంతో రావణ్ లాంటివాళ్ళు ఇప్పుడు నోరు మూసుకొని కూర్చున్నారు. వాస్తవానికి ఇక్కడ రావణ్ లేదా శ్రవణ్ వల్ల వైసీపీకి పెద్దగా ఉపయోగం లేదు.

ఎందుకంటే వైసీపీకి దళిత క్రైస్తవులు ఓట్లు ఆల్రెడీ ఉన్నాయి. మొదటి ఎన్నికల్లో కొంత మాత్రమే తగ్గాయి. ఎస్సీ.. ఎస్టీలు కూడా జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నారు. అలాంటప్పుడు శ్రావణ్ విషయంలో.. రావణ్ విషయంలో జగన్ ఎందుకు తొందర పడుతున్నారు.. ఎందుకు ఆయన వకాల్తా పుచ్చుకుంటున్నారో అర్థం కావడం లేదు. పవన్ కళ్యాణ్ వేసిన ట్రాప్ లో పడి జగన్ ఇబ్బంది పడుతున్నారు. ఇదే సమయంలో హిందువుల పట్ల జగన్మోహన్ రెడ్డిని విలన్ లాగా చిత్రీకరించే ప్రయత్నాన్ని పవన్ విజయవంతంగా పూర్తి చేశారు.

# కమలం వైపు నేతల చూపు

**నెల్లూరు** : ఏపీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల్లోని కీలక నాయకులు కొందరు బీజేపీ వైపు చూస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. వీరిలో అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా , ఎంపీలుగా ఉన్న ఒకరిద్దరు నాయకుల పేర్లు కూడా తరచుగా వినిపిస్తున్నాయి. 'ఏమో.. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో.. తప్పేముంది. ఈ పార్టీ కాకపోతే.. మరొకటి. నాకు సత్తా ఉంది. ఆ పార్టీకి చేర్చుకునేందుకు అవకాశం ఉంది.' అని క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఓ కీలక నాయకుడు ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించారు. ఇక, ఎంపీల విషయంలోనూ ఇదే తరహా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి కోస్తా జిల్లాల్లోని ఓ ఎంపీ గత ఎన్నికలకు ముందు చివరి నిమిషంలో టీడీపీ బీ ఫాం దక్కించుకున్నారు. కానీ, ఆయన పార్టీపరంగా కంటే.. జాతీయస్థాయి నేతలతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు. దీనికి కారణం.. అవసరమైతే.. వచ్చే ఎన్నికల్లో మార్పు కోసమేనని ఆయన చెబుతున్నారు. ఇది వినేందుకు చిత్రంగా ఉన్నా.. ఎవరికి వారు అప్పుడే కర్చీఫ్‌లు రెడీ చేసుకుంటున్నారు.ఇక, వైసీపీలోనూ కొందరు ఎమ్మెల్యేలు ఇదే బాటలో ఉన్నారన్న చర్చ కూడా ఉంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఓ సీనియర్ నాయకుడు బీజేపీతో టచ్‌లోకి వెళ్లారు. అయితే.. ఆయన కీలక పదవిని ఆశించారని.. ఆ పదవి ఇచ్చే విషయంలో బీజేపీ వెనక్కి తగ్గడంతో ఆయన మౌనంగా ఉన్నారని వైసీపీలోనే చర్చ సాగుతోంది. ఇక, ఓ ఎంపీ అయితే.. నేరుగా బీజేపీ నేతలతోనే కలివిడిగా ఉంటున్నారు. ఢిల్లీలోనే ఎక్కువ సమయం గడిపేస్తున్నారు. బీజేపీ మంత్రుల కార్యాలయాల్లోనూ ఆయన కనిపిస్తున్నారు. ఎంపీగా పనులు చేయించుకునేందుకు వచ్చానని సదరు పార్లమెంటు సభ్యుడు సెలవిస్తున్నారు. అయితే.. ఇదంతా ఎందుకంటే.. అధికార పార్టీకి చెందిన నాయకుల్లో టికెట్ల బెంగ కనిపిస్తోంది. వారిపై చేయిస్తున్న సర్వేల్లో మార్కులు తగ్గడం... వచ్చే ఎన్నికల్లో టికెట్లు దక్కుతాయోలేదో నన్న బెంగ వెంటాడుతుండడంతో సదరు నేతలు ముందుగానే వచ్చే ఎన్నికలకు ప్రిపేర్ అవుతున్నారు. ఇక, వైసీపీ నాయకుల్లో వచ్చే ఎన్నికలపై పెద్దగా ఆశలు లేకుండా పోతున్నాయన్న వాదన ఉంది. ఏమో మళ్లీ విపక్షంలో కూర్చునే పరిస్థితి వస్తుందేమోనని వారు బెంగ పెట్టుకున్నారని అంటున్నారు. అందుకే కేసుల బెడద నుంచి తప్పించుకునేందుకు బీజేపీతో ముందుగానే టచ్‌లోకి వెళ్లిపోయారట.

# ఉండవల్లికి కీలక బాధ్యతలు..

**రాజమండ్రి,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎప్పుడూ ఒక ఆసక్తికర చర్చగా మారుతూ వస్తుంది. ఒకప్పుడు రాష్ట్రాన్ని ఏలిన ఈ పార్టీ విభజన తర్వాత వరుసగా జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. చాలా ప్రాంతాల్లో డిపాజిట్లు కోల్పోయి కేవలం రెండు శాతం ఓటు బ్యాంకుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నది. ఇలాంటి క్లిష్టమైన సమయంలో పార్టీ బాధ్యతలు స్వీకరించడానికి చాలా మంది సీనియర్ నేతలు వెనకడుగు వేస్తూ వచ్చారు. విభజన అనంతరం రఘువీరా రెడ్డి, సాకే శైలజానాథ్, ఆ తర్వాత గోదావరి జిల్లాకు చెందిన నేతతో పాటు ప్రస్తుతం వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే రానున్న రోజుల్లో ఏపీ కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన జరగనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన వెంటనే హైకమాండ్ ఏపీ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించనుంది. పార్టీకి కొత్త జవసత్వాలు అందించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈసారి సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ తూకాలను ఖచ్చితంగా పరిగణలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఏపీలో అత్యంత బలమైన సామాజిక వర్గానికి చెందిన కీలక నేతకు పీసీసీ పీఠం దక్కే అవకాశం ఉందని సమాచారం. 2029 ఎన్నికల లక్ష్యంగా ఇప్పటి నుంచే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని జాతీయ నాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే నాయకత్వ మార్పుతో పాటు కమిటీల ప్రక్షాళన చేపట్టాలని నిర్ణయించారు.గతంలో పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని హైకమాండ్ కోరిన ఒక సీనియర్ పెద్దాయన సున్నితంగా తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కేంద్రంలో కీలక మంత్రి పదవులు నిర్వహించిన ఆ గోదావరి జిల్లా నేతకు బాధ్యతలు ఇస్తే పార్టీ పుంజుకుంటుందని భావించారు. అయితే జాతీయ స్థాయిలో మారుతున్న రాజకీయ పరిణామాలు, దక్షిణాదిన కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఆ పెద్దాయన ఆలోచనలో మార్పు వచ్చినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకత తమకు కలిసి వస్తాయని ఆ నేతలు లెక్కలు వేస్తున్నారు. ఏపీ రాజకీయాల్లో నెలకొన్న శూన్యతను భర్తీ చేయడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నారు.ఈ రేసులో ఉత్తరాంధ్ర నుంచి ఒక కేంద్ర మాజీ మంత్రి పాటు రాయలసీమ ప్రాంతం నుంచి పలువురు సీనియర్ నాయకులు తీవ్ర ఆసక్తి కనబరుస్తున్నారు. గడచిన ఎన్నికల ఫలితాలతో పోలిస్తే 2029 ఎన్నికల వాతావరణం పూర్తిగా భిన్నంగా ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు నమ్ముతున్నాయి. వైఎస్ షర్మిల నాయకత్వంలో జరిగిన ప్రయత్నాలు ఒక బేస్‌ను ఏర్పాటు చేశాయని, ఇప్పుడు దానిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని విశ్లేషిస్తున్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలపై నమ్మకం ఉన్న ప్రజలు ఇంకా ఉన్నారని, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# టూ టైర్ సిటీస్ లో విల్లా కల్చర్

**కాకినాడ,** : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ పరిసర ప్రాంతాలతో పాటు కాకినాడ అచ్యుతాపురం ఎకనామిక్ జోన్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంబడి రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పారిశ్రామిక విస్తరణ, మౌలిక వసతుల కల్పన వేగవంతం కావడంతో ఈ కారిడార్‌లోని ల్యాండ్ మార్కెట్ వైపు మదుపరులు భారీగా ఆకర్షితులవుతున్నట్లు ఈ వారం పత్రికల బిజినెస్ పేజీలు ప్రత్యేక విశ్లేషణాత్మక కథనాలను ప్రచురించాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఇంతలా పుంజుకోవడానికి ప్రధాన బలం గోదావరి జిల్లాల్లోని సంపన్న వర్గాల నుంచి వస్తున్న పెట్టుబడులేనని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో అత్యంత లాభదాయకంగా సాగుతున్న ఆక్వా రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక పారిశ్రామికవేత్తలు తమకు వస్తున్న లాభాలను సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ మార్గంగా భావించి భూములపై పెడుతున్నారు. షేర్ మార్కెట్, ఇతర వ్యాపారాల కంటే స్థిరాస్తి రంగానికే దీర్ఘకాలంలో తిరుగులేని లాభాలు వస్తుండటంతో, వీరంతా గ్రూపులుగా ఏర్పడి మరీ కనెక్టింగ్ రోడ్ల వెంబడి వందల ఎకరాలను కొనుగోలు చేస్తున్నారు.రాజమండ్రి రూరల్ పరిధిలోని శాటిలైట్ సిటీ పరిసరాలు, కడియం, జేగురుపాడు వైపు వెళ్లే మార్గాలతో పాటు.. కాకినాడ నుంచి అచ్యుతాపురం సెజ్ కనెక్టివిటీ ఉన్న రహదారుల ఇరువైపులా కొత్త కొత్త వెంచర్లు వెలుస్తున్నాయి. డీటీసీపీ అనుమతులతో మౌలిక వసతులు కల్పిస్తూ రియల్టర్లు వేస్తున్న లేఅవుట్లకు హాట్ కేకుల్లా డిమాండ్ ఏర్పడింది. మధ్యతరగతి వర్గాలు సొంత ఇంటి కల కోసం ఓపెన్ ప్లాట్లను ఎంచుకుంటుంటే, హైవే ఫేసింగ్ ఉన్న బిట్లను కమర్షియల్ అవసరాల కోసం కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున పోటీ నడుస్తోంది.స్థానిక పారిశ్రామిక వేత్తల అండదండలు, నిరంతర నగదు సరఫరా పుష్కలంగా ఉండటంతో ఇక్కడి స్థిరాస్తి వ్యాపారానికి ఎటువంటి ఢోకా లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. అటు ఐటీ, ఇటు పారిశ్రామికంగా కాకినాడ–రాజమండ్రి జంట నగరాల మధ్య రీజినల్ గ్రోత్ కారిడార్ వేగంగా విస్తరిస్తుండటంతో రాబోయే రోజుల్లో ఇక్కడ చదరపు గజం ధరలు మరింతగా పెరగడం ఖాయమని, ఫలితంగా సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల ఆదాయం కూడా భారీగా పెరుగుతోందన్న అంచనాలున్నాయి.

# 40 రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలు



**ఒంగోలు,** : ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళు అవుతున్న తరుణంలో.. స్థానిక సంస్థల ఎన్నికలను సైతం పూర్తి చేసి మిగతా రెండున్నర సంవత్సరాల పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేవలం 40 రోజుల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉంది. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు, అదే సమయంలో ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. చివరిగా పంచాయతీ ఎన్నికలను పూర్తిచేసి స్థానిక సంస్థలకు పాలకవర్గాలను తేవాలని భావిస్తోంది. విజయదశమి నాటికి మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉంది కూటమి ప్రభుత్వం. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితేనే ఆర్థిక సంఘం నిధుల విడుదలకు అవకాశం ఉంటుంది. కేంద్రం విడుదల చేసే నిధులకు మోక్షం కలుగుతుంది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా ఏడు కార్పొరేషన్లతో పాటు 108 మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటి పాలకవర్గం గడువు మార్చి తోనే ముగిసింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తాంది ప్రభుత్వం. దానికి కారణం లేకపోలేదు. పట్టణాల్లో కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత ఉంది. పైగా మిగతా మిత్రపక్షాలతో పోల్చుకుంటే టిడిపికి బలం ఎక్కువ. అందుకే పొత్తులో భాగంగా మున్సిపాలిటీలను జనసేనకు కేటాయించి.. మెజారిటీ మున్సిపాలిటీలను మాత్రం టిడిపి తీసుకోవాలని చూస్తోంది. బిజెపికి సైతం కొంత భాగస్వామ్యం ఇచ్చే ఛాన్స్ ఉంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్కడకు పక్షం రోజుల వ్యవధిలోనే జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను పూర్తి చేయాలని భావిస్తోంది. ఎందుకంటే ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తులు కాకుండా.. 26 జిల్లాలకు సంబంధించి జిల్లా పరిషత్తు ఎన్నికలు జరగనున్నాయి.చివరిగా పంచాయతీ ఎన్నికలను అక్టోబర్ మొదటి వారంలోనే మూడు విడతల్లో పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. అంటే విజయదశమి లోపు దాదాపు అన్ని స్థానిక సంస్థలకు పాలకవర్గాలు తేవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికలతో పాటు ప్రాదేశిక ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వస్తాయి. ఆ ప్రభావం పంచాయితీ ఎన్నికలపై కూడా పడుతుంది. ఈ మొత్తం స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతం సీట్లను సంపాదించవచ్చు అనేది ప్రభుత్వ ఆలోచన. గతం మాదిరిగా కాకుండా.. ఏకగ్రీవాలను తగ్గించి.. పోటీ వైపే మొగ్గు చూపించి వైసిపికి మరోసారి షాక్ తినిపించాలని చూస్తోంది కూటమి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పక్కా వ్యూహం అమలు చేయనుంది. చూడాలి ప్రభుత్వ ప్రయత్నం, ఆలోచన ఎంతవరకు ఫలిస్తుందో..

# పిడిఎస్ ద్వారా స్టీమ్ రైస్ పంపిణీ

విజయవాడ, :రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా అందిస్తున్న బియ్యాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించకపోవడానికి గల కారణాలపై పౌర సరఫరాల శాఖ సమగ్ర అధ్యయనం నిర్వహించింది. ప్రతి కిలోపై రూ.56 వరకు రాయితీ ఇస్తున్నప్పటికీ వినియోగం తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం ప్రస్తుతం పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యతేనని గుర్తించినట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలు ఎక్కువగా ఇష్టపడే స్టీమ్ రైస్ అందిస్తే వినియోగం పెరగడంతో పాటు బియ్యం పక్కదారి పట్టకుండా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని 42 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద స్టీమ్ రైస్‌ను విజయవంతంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ విధానాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థలోనూ అమలు చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ప్రతిపాదించగా సానుకూల స్పందన లభించిందన్నారు.దేశంలోనే తొలిసారిగా కాకినాడ జిల్లాలో పిడిఎస్ ద్వారా స్టీమ్ రైస్ పంపిణీకి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో రేషన్ కార్డుదారులు, పాఠశాలలు, హాస్టళ్ల అవసరాల కోసం నెలకు సుమారు 9 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమవుతుందని అంచనా వేశారు. పైలట్ విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. అలాగే కేంద్రం అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ ధాన్యం సేకరణకు అంగీకరించిందని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని చెప్పారు.ఈ త్రైమాసికంలో రాష్ట్రవ్యాప్తంగా 1,000 'విూ మార్ట్'లను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్‌సీసీఎఫ్‌తో ఒప్పందం కుదిరిందని, ఈ మార్టుల్లో సుమారు 70 రకాల నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు లభిస్తాయని చెప్పారు. ఆగస్టు 1 నుంచి 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక అవుట్‌లెట్లలో బీపీటీ స్టీమ్ రైస్‌ను కిలో రూ.52కు, గ్రేడ్–1 రా రైస్‌ను రూ.50కు విక్రయించనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో స్వర్ణ రకం బియ్యాన్ని కూడా రైతు బజార్ల ద్వారా రూ.40కే అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ప్రతి రేషన్ కార్డుదారుడికి 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు.బియ్యం ప్యాకింగ్ నుంచి వినియోగదారుడి వరకు పూర్తి ట్రాకింగ్ కోసం క్యూఆర్ కోడ్‌కు బదులుగా ఆర్‌ఎఫ్‌ఐడీ విధానాన్ని కాకినాడ జిల్లాలో పైలట్‌గా అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే సీబీడీసీ ఆధారిత డిజిటల్ వాలెట్ విధానాన్ని ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ విధానం వల్ల ప్రజలకు రాయితీ నేరుగా అందడంతో పాటు రేషన్ డీలర్ల కమిషన్‌కు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి స్పష్టం చేశారు. .

# విశాఖలో రియల్ షాక్

**విశాఖపట్టణం,** :ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్ట్ ఒక గేమ్ ఛేంజర్‌గా మారిన మాట వాస్తవమే. అయితే, దీనిని ఆసరాగా చేసుకుని విశాఖ నగర శివారైన ఆనందపురం జంక్షన్ నుండి పద్మనాభం, భోగాపురం వెళ్లే కారిడార్లలో భూముల ధరలు ఇప్పుడు ఊగిసలాడుతున్నాయి. విమానాశ్రయ పనులు శరవేగంగా సాగుతుండటంతో ఇన్వెస్టర్లు ఇటువైపు మొగ్గు చూపుతారనే అంచనాలతో రేట్లు విపరీతంగా పెంచేసారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలిస్తే.. ఆ రేట్లకు, ఇక్కడి వాస్తవ మార్కెట్ డిమాండ్‌కు అస్సలు పొంతన లేకపోవడంతో ధరల్లో భారీ హెచ్చుతగ్గులు కనిపిస్తూ, కొనుగోలుదారులను అయోమయంలో పడేస్తున్నాయి.ఈ ప్రాంతంలో ధరలు స్థిరంగా ఉండకపోవడానికి ప్రధాన కారణం కొందరు బ్రోకర్లు, స్థానిక డెవలపర్లు సృష్టించిన ఊహాజనిత మార్కెట్ మాత్రమే. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చేస్తోంది కాబట్టి రాత్రికి రాత్రే ఇక్కడ భూముల విలువ కోట్లకు చేరుతుందనే కలరింగ్ ఇచ్చి, ల్యాండ్ రేట్లను అమాంతం ఆకాశానికి చేర్చారు. ఎకరం లేదా గజం ధరను వాస్తవ విలువ కంటే మూడు, నాలుగు రెట్లు పెంచి బోర్డులు పెట్టారు. అయితే, ఈ విపరీతమైన హైప్ కారణంగా సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులు ఈ జోన్ వైపు రావడమే మానేశారు.దీని ఫలితంగా.. ఆనందపురం, పద్మనాభం లోపలి పరిసరాల్లో వెలిసిన కొన్ని వెంచర్లు ఇప్పుడు కస్టమర్లు లేక వెలవెలబోతున్నాయి. ప్రారంభంలో భారీ ఆర్భాటంతో, ఆకర్షణీయమైన బ్రోచర్లతో ప్లాట్ల అమ్మకాలు జరిపినప్పటికీ.. ఇప్పుడు అక్కడ కొనే నాథుడే కరువయ్యాడు. మున్సిపల్ అనుమతులు లేకుండా, కేవలం పంచాయతీ లేఅవుట్లతో వేసిన వెంచర్లలో పెట్టుబడి పెడితే భవిష్యత్తులో చిక్కులు వస్తాయని ఇన్వెస్టర్లు గ్రహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఆర్టిఫిషియల్ హైప్‌తో పెరిగిన రేట్లు కాస్తా.. ఇప్పుడు డిమాండ్ లేక ఒక్కసారిగా కిందికి పడిపోతున్నాయి.అందుకే ఈ కారిడార్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు తీవ్ర అప్రమత్తతతో వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆనందపురం–పద్మనాభం బెల్ట్‌లో భవిష్యత్తు ఉన్నప్పటికీ.. కేవలం ఎయిర్‌పోర్ట్ సెంటిమెంట్‌ను నమ్మి అడ్డగోలు ధరలకు అన్–అప్రూవ్డ్ ప్లాట్లు కొని ఇరుక్కోవద్దని సూచిస్తున్నారు

# దస్తావేజులేఖర్ల సమస్యలను పరిష్కరించాలి

రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.396తో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది దస్తావేజులేఖర్లు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల జీవనోపాధి ప్రమాదంలో పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటిలో దస్తావేజులేఖర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో చిన్న వృత్తిదారుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. దస్తావేజుల తయారీ హక్కులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ఏళ్ల తరబడి ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లలో ఆధార్ ఓటీపీ సమస్యలు, సర్వర్లు తరచూ పనిచేయకపోవడం, డేటాబేస్ లోపాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెల్లించిన చలానా సొమ్ము వృథా కావడంతో ప్రజల ఆగ్రహానికి దస్తావేజులేఖర్లు బలవుతున్నారని తెలిపారు.చిన్న వృత్తిదారుల జీవనోపాధిని కాపాడాల్సిన ప్రభుత్వమే వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. జీఓ నెం.396ను తక్షణమే రద్దు చేసి, దస్తావేజులేఖర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల హక్కులు, చిన్న వృత్తిదారుల సంక్షేమ పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నవాజ్, నాయకులు అన్నా సలీం,ఖలీల్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# నేతన్నల ఇన్ స్టా బాట





**న్యూఢిల్లీ,** : దేశ రాజకీయాల్లో ఇప్పుడు గాలి మారింది. ఒకప్పుడు ప్రెస్ మీట్లు, కరపత్రాలతో సాగిన రాజకీయం.. ఆ తర్వాత ఫేస్‌బుక్ కథనాలు, ఎక్స్ వార్లకు మారింది. కానీ ఇప్పుడు ఆ పాత వేదికలన్నీ బామ్మల కాలం నాటి ముచ్చట్లుగా మారిపోయాయి. పొలిటికల్ లీడర్లంతా ఇప్పుడు హుటాహుటిన ఇన్‌స్టాగ్రామ్ బాట పడుతున్నారు. కారణం ఒక్కటే.. ఓటర్లలో నిశ్శబ్దంగా పెద్ద శక్తులుగా మారుతున్న జెన్ జీ ఎక్స్ ను సమాచారం తెలుసుకోవడానికి వాడుకుంటున్నారు. ఫేస్‌బుక్‌కు అసలు గుడ్ బై చెప్పేశారు. వారు రోజంతా పడికాపులు కాసేది కేవలం ఇన్‌స్టా రీల్స్, షార్ట్స్ లోనే. అందుకే ఇప్పుడు రాజకీయం నడవాలంటే కుడిచేతి బొటనవేలితో స్వైప్ చేసే రీల్స్ పవర్ కావాల్సిందేనని నేతలు డిసైడ్ అయ్యారు. విషయం ఎంత తీవ్రంగా ఉందంటే.. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా జెన్ జీ భాషలోనే సంభాషించడానికి ఇన్‌స్టా వేదికగా ఫ్రంట్-కెమెరా సెల్ఫీ వీడియోలు , రీల్స్ పోస్ట్ చేయడం మొదలుపెట్టారు. 10.5 కోట్లకు పైగా ఫాలోవర్లతో డిజిటల్ స్పేస్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రధాని నుంచి మొదలుకొని, స్థానిక వార్డు మెంబర్ దాకా అందరూ ఇన్‌స్టా అల్గారిథమ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ట్విట్టర్ అనేది కేవలం ప్రెస్ రిలీజ్ పోస్ట్ చేసుకునే ఆఫీస్ బోర్డుగా మారిపోగా.. ప్రచారాన్ని, వ్యక్తిత్వాన్ని వైరల్ చేసుకోవడానికి ఇన్‌స్టాగ్రామ్ ఒకే ఒక్క అస్త్రంగా మారింది. యువతను ఆకట్టుకోవాలంటే వారి మైండ్ సెట్‌కు తగ్గట్టుగా కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో పొలిటికల్ వార్ రూమ్‌లు కూడా ఇప్పుడు పిఆర్ ఏజెన్సీలతో రీల్స్ ప్రాజెక్టులు డిజైన్ చేయిస్తున్నాయి. దశాబ్దాలుగా పొడుగాటి పంచెలు, మైకులు పట్టుకుని ఐదు పేజీల మైక్ ఉపన్యాసాలు దంచేసే పాతతరం రాజకీయ నేతలకు.. ఈ 15 సెకన్ల రీల్స్ లాజిక్ అర్థం కాక చమటలు పడుతున్నాయి. జెన్ జీని మెప్పించడం కోసం కెమెరా ముందుకొచ్చి నిలబడటం, కుర్రాళ్లతో కలిసి ట్రెండింగ్ ఆడియోలకు హావభావాలు ఇవ్వడం, నేరుగా ఫోన్ వంక చూస్తూ హేయ్ గైస్ " అని పలకరించడం.. పాపం మన పొలిటీషియన్లకు పెద్ద అగ్నిపరీక్షలా మారింది. సెల్ఫీ యాంగిల్ సరిగ్గా కుదరక, మాట్లాడే స్టైల్ మోతాదు మించడంతో అనేక మంది నేతల ప్రయోగాలు మీమర్స్ కి కడుపుబ్బ నవ్వించే డైలీ కంటెంట్‌గా మారిపోతున్నాయి. మరోవైపు ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ చాలా విచిత్రమైనది. అక్కడ గంభీరమైన రాజకీయ ప్రసంగాలు చెల్లవు. జెన్ జీకి నచ్చే సరదా స్లాంగ్ , పాప్ కల్చర్ ట్రెండ్స్, కట్-షార్ట్ ఎడిటింగ్ లేకపోతే ఆ రీల్‌ను క్షణాల్లో పైకి నెట్టేస్తారు. దీంతో పొలిటికల్ పార్టీల సోషల్ మీడియా వింగ్స్.. తమ లీడర్లను ఇన్‌ఫ్లుయెన్సర్లు గా మార్చేందుకు తంటాలు పడుతున్నాయి. ఏ నాయకుడు ఏ బ్రాండ్ టీషర్ట్ వేసుకున్నారు, ఏ కాఫీ షాప్‌లో కూర్చున్నారు, యువతతో కలిసి ఎలాంటి ఫన్నీ కౌంటర్లు వేశారనే కట్-షాట్స్ కోసం ఏకంగా కెమెరా టీమ్‌లను వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. నాన్-స్టాప్ పొలిటికల్ పోరాటాల కంటే రీల్స్‌కు వచ్చే లైకులు, కామెంట్లు, షేర్లే ఇప్పుడు నాయకుల పవర్‌ను కొలిచే కొలమానంగా మారాయి. ఓటు బ్యాంకు కోసం లీడర్లు పడే తిప్పలు ఇప్పుడు కేవలం వీధుల్లో పాదయాత్రలకే పరిమితం కాలేదు.. ఇన్‌స్టా స్క్రీన్ల పైకి చేరాయి. జెన్ జీ ఓటర్లను ఆకట్టుకోవడానికి అలవాటు లేని పనులు చేస్తూ, కుర్రాళ్ల ట్రెండ్స్‌ను అనుకరిస్తూ రాజకీయ నాయకులు పడుతున్న ఆర్గానిక్ అవస్థలు సామాజిక మాధ్యమాల్లో రక్తికట్టిస్తున్నాయి. ఎంత కష్టమొచ్చినా సరే.. ట్రెండింగ్ లో లేకపోతే రాజకీయంలో ఉనికికే ప్రమాదమని గుర్తించిన నేతలు, అలవాటు లేని ఈ ఇన్‌స్టా దారిలో కిందామీదా పడుతూ పయనించక తప్పడం లేదు!

# కాళేశ్వరం భూ గర్భంలో సమస్యలు



**కరీంనగర్,** : తెలంగాణలో రాజకీయంగా వివాదాస్పద అంశాల్లో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిముఖ్యమైనది. భారీ ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మూడేళ్ల నుంచి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, మరియు సుందిళ్ల బ్యారేజీల దిగువన భూగర్భంలో అనేక సాంకేతిక లోపాలు ఉన్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ పరీక్షలలో తేలింది. బ్యారేజీల కొన్ని వెంట్స్ (నీరు ప్రవహించే మార్గాలు) కింద ఖాళీ ప్రదేశాలు ఏర్పడి నీరు చేరడం (కేవిటీస్), పెద్ద పరిమాణంలో బోల్డర్లు, దెబ్బతిన్న రాతి పొరలు, రాళ్ల దిగువ భాగాన పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ జియోఫిజికల్ పరిశీలనల ఆధారంగా పుణెలోని ప్రసిద్ధ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ డైరెక్టరు సెల్వబాలన్ ఒక సమగ్ర నివేదికను తెలంగాణ నీటిపారుదల శాఖకు పంపారు. 3 బ్యారేజీల దిగువన సుమారు 30 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న పరిస్థితులు, సీపేజీ మార్గాలు, అనామలీస్ (భిన్నమైన పరిస్థితులు)ను అధ్యయనం చేయడానికి ఈ అధునాతన జీపీఆర్ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించింది. ఈ అధ్యయనంలో భాగముగా మూడు బ్యారేజీల్లోని మొత్తం 225 వెంట్లకు గాను 217 వెంట్స్ వద్ద క్షేత్రస్థాయి అధ్యయనాలు జరిగాయి. ఈ నివేదికలోని వివరాల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలోని 7 వెంట్స్ దిగువన అత్యంత తీవ్రమైన అనామలీస్ నమోదయ్యాయి. కీలకమైన మేడిగడ్డలోని 7వ బ్లాక్‌కు చెందిన 17, 18, 19, 20, 21 వెంట్లలోనూ, 8వ బ్లాక్‌లోని 7వ వెంట్‌లోనూ, 5వ బ్లాక్‌లోని 35వ వెంట్‌లోనూ ఈ భూగర్భ లోపాలను గుర్తించినట్లు నివేదికలో తెలిపారు. ఇదే ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలోని 5వ బ్లాక్‌లో ఉన్న 47వ వెంట్ ఎగువ భాగంలోనూ, సుందిళ్ల బ్యారేజీలో 25, 31, మరియు 53వ వెంట్స్ వద్ద ఎగువ, దిగువ ప్రాంతాలలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ 3 బ్యారేజీలలో కలిపి మొత్తం 11 వెంట్స్ కింద మాత్రమే ఎలాంటి సమస్యలు లేదా అనామలీస్ లేవని, మిగతా వాటిలో చిన్న సమస్యలు ఉన్నాయని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం. మేడిగడ్డ వద్ద నీటి ఉధృత ప్రవాహాల కారణంగా ఇసుక కొట్టుకుపోయి, రాఫ్ట్ దిగువన పెద్ద ఎత్తున శూన్య ప్రాంతాలు ఏర్పడ్డాయి. 6 వెంట్స్ వద్ద పదికి పైగా విభిన్నమైన అనామలీస్ జోన్లను శాస్త్రవేత్తలు నమోదు చేశారు. ఇటువంటి పరిస్థితులు నీటి అంతర్గత సీపేజ్, పైపింగ్ వంటి ప్రమాదకర పరిణామాలకు దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, జీపీఆర్ పరీక్షలు కేవలం భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి మాత్రమే పరిమితమని, నేరుగా స్ట్రక్చరల్ లోపాలను ఇవి నిర్ధారించలేవని సీడబ్ల్యూపీఆర్ఎస్ స్పష్టం చేసింది. అందువల్ల పునరావాస లేదా మరమ్మతు పనులు ప్రారంభించే ముందు బోర్‌హోల్, కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ వంటి ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించడం అనివార్యమని సూచించింది. ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణ సమయంలో ముందస్తు భూగర్భ అన్వేషణ పరీక్షలు చేపట్టకపోవడం వల్లే ఈ సమస్యలు ముందుగా గుర్తించలేకపోయినట్లు ఇంజినీరింగ్ టీమ్ పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నివేదికను బయటపెట్టడం గానీ, మంత్రులు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ ( సీడబ్ల్యూపీఆర్ఎస్) నివేదికపై స్పందిస్తే మరిన్ని విషయాలు బయిటకు వచ్చే అవకాశం ఉంది

# ఇప్పుడు అదిలాబాద్ ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్



**అదిలాబాద్,** : ఏపీలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కాగా, దీనిపై కూటమి ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ఇది తమ ఘనతేనని క్లెయిమ్ చేస్తున్నాయి. తమ హయాంలోనే దాదాపు ఎయిర్ పోర్ట్ పనులు పూర్తికాగా, సీఎం చంద్రబాబు ఫినిషింగ్ వర్క్స్ పూర్తి చేశారని వైసీపీ అంటోంది. తాము ఏది సాధించినా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటు అయిందంటూ కూటమి నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ విషయంలోనూ క్రెడిట్ గేమ్ మొదలైంది. సాధించింది తామేనని బీజేపీ నేతలు చెబుతంటే, బీజం వేసింది తానేనని, మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎంపీ సోయం బాపూరావు వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మంజూరు, పనులకు అనుమతులపై మాజీ ఎంపీ సోయం బాపూరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, దానికి గతంలో బీజం వేసింది తానేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజరయ్యారు. ముందుగా గ్రామనికి చేరుకున్న నాయకులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పార్టీ శ్రేణఉలకు పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కృషితో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలతో ఆదిలాబాద్ జిల్లా కు ఎయిర్ పోర్ట్ మంజూరు అయ్యిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం కోసం అప్పటి కేంద్ర మంత్రులకు ప్రధానికి వినతిపత్రాలు ఇచ్చానని, అంటే ఈ ఎయిర్‌పోర్ట్ కోసం ముందస్తుగా బీజం వేసింది తానేనని గుర్తు చేశారు. దానికి సాక్షం బీజేపీ ఎమ్మెల్లే పాయల్ శంకర్ అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్లే, బీజేపీ నాయకులు తామే ఆదిలాబాద్ కు విమానాశ్రయం తెచ్చింది తామేనని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేస్తే స్థానిక ఎమ్మెల్లే శంకర్ తానే చేస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉ ఒదన్నారు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇచ్చిందని, రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దీన్ని పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేను ఓడగొట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ బాటలో డీకే...



**బెంగళూరు,** :ఎన్నికల సమయంలో వేసే రాజకీయ ఎత్తుగడలు, విమర్శలు వేరని.. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన విషయానికి వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడమే నిజమైన రాజధర్మమని కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నిరూపించారు. శనివారం మైసూరులోని రామకృష్ణ విద్యాలయ ప్రాంగణంలో ప్రతిష్టాత్మక వివేకనంద స్మారక యూత్ సెంటర్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీతో వేదిక పంచుకున్న డికేఎస్, సభాముఖంగా ప్రధానిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. "మా ప్రధాని మోదీ ఈ చారిత్రాత్మక వేడుకకు రావడం చాలా గర్వకారణం" అని కొనియాడారు. "రాష్ట్ర అభివృద్ధి విషయంలో మొత్తం కర్ణాటక మీతో నిలబడుతుంది. మనం అంతా కలిసి పనిచేద్దాం. కర్ణాటక అభివృద్ధి చెందితేనే దేశం కూడా వృద్ధి చెందుతుంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో కర్ణాటకకు విశాల హృదయంతో సహాయం అందించి, ఆదుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, తనకు మాట్లాడేందుకు కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉందని, ప్రధాని మోదీ దేశ ప్రజలకు ఇచ్చే సందేశం చాలా కీలకమైనదని, కాబట్టి తన సమయాన్ని వృథా చేయబోనంటూ ఆయన వేదికపై గౌరవప్రదంగా ప్రసంగాన్ని ముగించడం, ఆ తర్వాత ప్రధాని మోదీ ? డికేఎస్ ఒకరి చేయి ఒకరు పట్టుకుని ఆప్యాయంగా నడుచుకుంటూ వెళ్లడం మీడియాలో హైలైట్ అయ్యింది. రాజకీయాల్లో సైద్ధాంతిక విభేదాలు, విమర్శలు సహజమే అయినప్పటికీ, అధికారంలోకి వచ్చాక కేంద్రంతో వైరం పెట్టుకుంటే నిధుల కేటాయింపులు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతిని చివరికి రాష్ట్రానికే తీవ్ర నష్టం జరుగుతుందనే పచ్చి నిజాన్ని డి.కె. శివకుమార్ గుర్తించారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కేంద్రంతో సత్సంబంధాలు నెరపుతూ రాష్ట్ర ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ఉత్తమ మార్గమని ఆయన భావించారు. రాజకీయ వేదికలపై ప్రత్యర్థులుగా పోరాడినా, పాలనా వ్యవస్థలోకి రాజకీయాలను తీసుకురాకూడదనే ఒక స్పష్టమైన దృక్పథాన్ని ఈ పరిణామం ద్వారా ఆయన చాటిచెప్పారు. సరిగ్గా ఇదే తరహా పరిణతి కూడిన వ్యూహంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా మొదటి నుంచి పయనిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రగతి , మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, బడ్జెట్ నిధుల కోసం ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలసి వినతులు అందించారు. కేంద్రంతో మేము యుద్ధం చేయం.. రచ్చ చేయం.. కలసి పనిచేసి రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకుంటాం అనే ముక్కుసూటి పాలసీని రేవంత్ పాటించారు. ఇప్పుడు కర్ణాటకలో డి.కె. శివకుమార్ కూడా అదే రేవంత్ మోడల్‌ను అనుసరిస్తూ, పరిపాలనకు-రాజకీయాలకు మధ్య గీత గీసి ముందుకు సాగడం దక్షిణాది కాంగ్రెస్ పాలనలో సరికొత్త రాజకీయ సంస్కృతికి అద్దం పడుతోంది.

# రంగనాధ్‌ను తప్పిస్తారా?

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చుట్టూ న్యాయపరమైన ముళ్లకంప అల్లుకుంటోంది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే లేదా ఒకరి తర్వాత ఒకరుగా ఏకంగా ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులు ఈ ఏజెన్సీ తీరుపై, దాని అధిపతి ఐపీఎస్ అధికారి ఎ.వి. రంగనాథ్ వైఖరిపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. బుల్డోజర్ సంస్కృతి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలకు దిగడం, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం వంటి చర్యలపై న్యాయస్థానం చేసిన ఘాటు వ్యాఖ్యలు హైడ్రా భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టాయి. లోతుకుంట భూ వివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగనాథ్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశించినంది. హైడ్రాను పౌరాణిక రాక్షస మృగంతో పోల్చిన న్యాయమూర్తి, తమను తాము సూపర్ కాప్స్ గా భావించుకోవడం చెల్లదని స్పష్టం చేశారు. కేవలం ఈ ఒక్క బెంచ్ మాత్రమే కాకుండా, ఇతర న్యాయమూర్తులు కూడా వేర్వేరు పిటిషన్లపై విచారణ సందర్భంగా నోటీసులు ఇవ్వకుండా చేపడుతున్న ఆకస్మిక చర్యలను, విచారణాధికారాల అతిక్రమణను తీవ్రంగా తప్పుబట్టారు. స్వయంగా కమిషనర్ రంగనాథ్ దాదాపు 62 కోర్టు ధిక్కరణ కేసుల్లో నిందితుడిగా ఉండటం న్యాయవ్యవస్థ తీవ్రంగా పరిగణించిన అంశంగా మారింది. హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన డ్రీమ్ ప్రాజెక్టుగా, బ్రాండ్ హైదరాబాద్ పునరుద్ధరణగా ప్రచారం చేసుకున్నారు. ప్రారంభంలో ప్రజల నుంచి, పర్యావరణ వేత్తల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించినప్పటికీ, రోజువారీ కార్యకలాపాల్లో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించకపోవడమే ప్రస్తుతం ఏజెన్సీకి గొడ్డలిపెట్టుగా మారింది. ప్రతిపక్షాల విమర్శల కంటే కూడా, న్యాయస్థానాలు వరుసగా ఇస్తున్న ప్రతికూల తీర్పులు, వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా, పాలనాపరంగా పెద్ద సవాలుగా పరిణమించాయిహైకోర్టు ఏకంగా సీఎస్‌ను ఉద్దేశించి న్యాయసమ్మతమైన ఆదేశాలను గౌరవించే అధికారిని నియమించండి అని స్పష్టమైన సూచన చేయడంతో ఇప్పుడు బంతి రేవంత్ రెడ్డి కోర్టులోకి చేరింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి రంగనాథ్‌ను అదే పోస్టులో కొనసాగిస్తే, అది ప్రభుత్వం , న్యాయవ్యవస్థ మధ్య మరింత ఘర్షణ వాతావరణానికి దారితీసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం ఆశించిన హైడ్రా అసలు లక్ష్యం పక్కదారి పట్టి, కేవలం చట్టవిరుద్ధమైన ఏజెన్సీగా ముద్రపడే ప్రమాదముంది. ఈ పరిణామాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎ.వి. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి, మరొక అధికారికి బాధ్యతలు అప్పగించడం ద్వారా కోర్టు ఆదేశాలను గౌరవించినట్లవుతుందని, అలాగే ఏజెన్సీపై పడిన మరకను చెరిపేసి చట్ట పరిధిలోనే ఆక్రమణలపై చర్యలు కొనసాగించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రాబోయే రెండు మూడు రోజుల్లో హైడ్రా నాయకత్వ మార్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రంగనాథ్ పనులకు ఫుల్ పబ్లిసిటీ హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా చేపట్టిన సంస్కరణల సత్ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు దుర్గంధంతో అలమటిస్తూ, ఆక్రమణల కోరల్లో చిక్కుకుని మురుగు నీటి కుంటలా మారిన ఉప్పల్ నల్లచెరువు'.. నేడు కన్నులపండువగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో పునరుజ్జీవం పోసుకుంది. చెరువును ఆధునీకరించి, సుందరీకరించిన తీరుపై ఉప్పల్ నివాసితులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సిబ్బందిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. కొన్నేళ్లుగా నల్లచెరువు పరివాహక ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం, ప్లాస్టిక్ చెత్తతో నింపేయడం, అక్రమ నిర్మాణాలు వెలియడంతో చెరువు తన ఆస్తిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరింది. వర్షం వస్తే చాలు పరిసర కాలనీలైన పీఏసీఎస్ కాలనీ, ఉప్పల్ ప్రధాన రహదారులు జలమయమయ్యేవి. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన హైడ్రా, జీహెచ్ఎంసీతో కలిసి సమగ్ర కార్యాచరణను చేపట్టింది. చెరువు పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా, టన్నుల కొద్దీ పూడిక, చెత్తాచెదారాన్ని స్వల్పకాలంలోనే తొలగించి చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచింది. చెరువులోకి మురుగునీరు నేరుగా చేరకుండా డైవర్షన్ ఛానెళ్లను ఏర్పాటు చేసి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించారు. చెరువు కట్టను బలపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, సందర్శకుల కోసం సుందరమైన బెంచీలు, పచ్చదనంతో కూడిన ల్యాండ్‌స్కేపింగ్‌ను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళల్లో ఉప్పల్ వాసులు, చిన్నారులు, వృద్ధులు ప్రశాంతంగా గడిపేందుకు ఈ ప్రాంతం ఒక అద్భుతమైన వాకింగ్ అండ్ రీక్రియేషన్ స్పాట్ గా రూపాంతరం చెందింది. హైడ్రా పనుల పుణ్యమా అని దుర్గంధం, దోమల బెడద నుంచి విముక్తి లభించిందని, ఆస్తి విలువలు కూడా పెరిగాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా చెరువు బిఫోర్ ? ఆఫ్టర్ వీడియోలు, ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా.. ప్రజాధనం వృథా కాకుండా చెరువులను పునరుద్ధరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో హైడ్రా తన ప్రత్యేక ముద్రను వేసిందని నెటిజన్లు, ఉప్పల్ వాసులు కొనియాడుతున్నారు.

# విద్యా వ్యవస్థ అంత దారుణమా?



**హైదరాబాద్:** మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే. సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో సమస్యలను స్వయంగా పరిష్కరించే ధోరణి పూర్తిగా కరువవుతోంది. తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాసైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం. పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది. ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసుకోవాలి. యువత కేవలం డిగ్రీ పత్రాల కోసం కాకుండా నిజమైన నైపుణ్యాలు సంపాదించే దిశగా అడుగులు వేయాలి. ప్రభుత్వం కూడా కాలం చెల్లిన సిలబస్‌ను మార్చి పరిశ్రమలకు కావాల్సిన కోర్సులను కాలేజీల్లో ప్రవేశపెట్టాలి. అప్పుడే ఈ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడగలుగుతాడు. నేటితరం యువతకు కావాల్సింది కేవలం డిగ్రీ కాదు కానీ అద్భుతమైన సృజనాత్మకత. ఈ దిశగా అందరూ కలిసికట్టుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా?



రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకిరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపాటై పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎఎఊణ నుంచి 15 ఎఎఊణ వరకు పెరుగుతాయి. రీడింగ్ సమయంలో వీపు భాగం కుదురుగా ఉంచాలి. రెండు పాదాలు నేలపై ఉంచాలనే విషయాలు నిర్ధారించుకోవాలి. ఇలా చేస్తే చెకప్ సక్రమంగా ఉంటుంది. చేయి వేలాడదీయడం లేదా సపోర్ట్ లేకుండా ఉండటం మరొక సాధారణ తప్పు. చేయి గుండె స్థాయి కంటే తక్కువగా ఉంచినట్లయితే తప్పుగా అధిక రక్తపోటు రీడింగ్ వస్తుంది. అదేవిధంగా చేయి చాలా ఎత్తుగా పైకి లేపినా తప్పుగా తక్కువ రీడింగ్ వస్తుంది. చేయి గుండె స్థాయిలో సౌకర్యవంతంగా ఉండేలా ఉంచాలి. ఇది రక్తపోటును కొలవడానికి సరైన భంగిమ. కఫ్ సైజు అనేది రక్తపోటు రీడింగ్‌లను ప్రభావితం చేసే మరో ముఖ్యమైన అంశం. చాలా చిన్నగా ఉన్న కఫ్ తప్పుగా రీడింగ్‌లను పెంచుతుంది. అలాగే పెద్దగా ఉన్న కఫ్ కూడా తప్పుగా తక్కువ రీడింగ్‌కు దారితీస్తుంది. ఖచ్చితమైన కొలత కావాలంటే చేయి చుట్టుకొలతకు తగిన కఫ్‌ను మాత్రమే ఉపయోగించాలి.

# కాలేయం ఆరోగ్యానికి వ్యాయామాలు....




శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి.

కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది. వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది.

# చలికాలం స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?

చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేకపోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు.



చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు.మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

# మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!



మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం – ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్క్‌ను పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి.


# ఆడియన్స్ మరోసారి ప్రూవ్ చేసుకున్నారు



యంగ్ హీరోయిన్ నభా నటేష్ తాజాగా 'నాగబంధం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో వచ్చిన ఈ భారీ పౌరాణిక యాక్షన్ అడ్వెంచర్‌లో జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, ఐశ్వర్య మీనన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జులై 3న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా తాజాగా ఏర్పాటు చేసిన థాంక్యూ మీట్‌లో నభా నటేష్ సినిమాపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'ఇందులో నేను చేసిన పార్వతి పాత్రకు వస్తున్న స్పందన పట్ల నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. అయితే.. రివ్యూవర్స్ అంటే మాకు చాలా గౌరవం.

కానీ చాలా మంది తప్పుడు రివ్యూస్ ఇస్తున్నారు. అసలు సినిమా కూడా చూడకుండా ట్వీట్స్ వేస్తున్నారు. కానీ, సినిమా చూస్తున్నప్పుడు ఓ వ్యక్తి నాతో 'నేను ఈ సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. అందుకే మా అమ్మకు, నాన్నమ్మకు కూడా చూపించాలని వాళ్లను తీసుకుని రెండోసారి వచ్చాను అని చెప్పారు. చాలా మంది మా సినిమాను ఆదరిస్తున్నారు. నిజంగా కంటెంట్ బాగుంటే సినిమాను సక్సెస్ చేస్తారని ఆడియన్స్ మరోసారి ప్రూవ్ చేసుకున్నారు' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# వివాదంలో చిక్కుకున్న కంగనా రనౌత్ మూవీ...



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'క్వీన్-2'. ఈ సినిమా 2013లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ 'క్వీన్'కు సీక్వెల్‌గా రాబోతోంది. అయితే 'క్వీన్' సినిమా కంగనా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన చిత్రాల్లో ఒక్కటి కావడంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు పెరిగాయి. 'క్వీన్' మూవీతోనే ఆమెకు నేషనల్ అవార్డ్ కూడా రావడం విశేషం. మొదటి భాగాన్ని డైరెక్ట్ చేసిన వికాస్ బహల్ ఈ సీక్వెల్‌ను కూడా తెరకెక్కించారు. షూటింగ్ పూర్తి చేసుకుని


పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న 'క్వీన్-2' విడుదలకు సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, 'క్వీన్ 2' చిత్రం ఇప్పుడు పెద్ద చట్టపరమైన చిక్కుల్లో పడింది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిన కొన్ని రోజులకే, ప్రముఖ నిర్మాణ సంస్థ ఫాంటమ్ స్టూడియోస్ .. జియోస్టార్ సంస్థపై ఏకంగా రూ. 250 కోట్ల భారీ నష్టపరిహారం కోరుతూ కోర్టులో దావా వేసినట్లు టాక్. సరైన అనుమతులు లేకుండా, అనధికారికంగా ఈ సీక్వెల్‌ను తెరకెక్కించారంటూ ఫాంటమ్ స్టూడియోస్ యాజమాన్యం కోర్టును ఆశ్రయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఫాంటమ్ స్టూడియోస్ దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం..

'క్వీన్' సినిమాకు సంబంధించిన పూర్తి ఐపీ హక్కులు తమకే ఉన్నాయని వారు వాదిస్తున్నారు. జియోస్టార్ సంస్థ తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, కనీసం హక్కులను కూడా కొనుగోలు చేయకుండా ఈ సీక్వెల్ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లిందని వారు ఆరోపించారు. అందుకే ఈ భారీ దావా వేయాల్సి వచ్చిందని నిర్మాణ సంస్థ స్పష్టం చేసింది. అయితే ఈ విషయంపై ఇప్పటివకు జియోస్టార్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ నెట్టింట పలు పోస్టులు వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ఈ విషయంపై నెటిజన్లలో ఆసక్తి నెలకొంది. ఈ వివాదం 'క్వీన్-2' విడుదలపై ప్రభావం చూపే అవకాశముందా? అనే చర్చ కూడా జరుగుతోంది. అలాగే అనుకున్న సమయానికి విడుదల అవుతుందా? లేక వాయిదా పడుతుందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# ప్రీతి అస్రాని సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్

గతేడాది 'కిస్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన యంగ్ హీరోయిన్ ప్రీతి అస్రాని.. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే ప్రజెంట్ ఈ అమ్మడు చేతిలో ఉన్న ప్రాజెక్టులలో 'నిరమ్' ఒకటి. క్రిష్ణ బలరాం దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీని స్క్వేర్ సినిమాస్ బ్యానర్‌పై రెండో ప్రాజెక్టుగా రూపొందుతోంది. ఇమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఇందులో ముగెన్ రావు హీరోగా నటిస్తుండగా.. ప్రీతి అస్రానితో పాటు తాన్యా హోప్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. తాజాగా రిలీజ్ డేట్ అప్డేట్ పంచుకుంది ప్రీతి. ఈ మేరకు 'ప్రతిరంగు ఒక కథను చెబుతుంది.. ఈ ఆగస్టులో దానిని చూసే సమయం ఆసన్నమైంది' అనే క్యాప్షన్‌తో ఓ స్పెషల్ వీడియో పంచుకున్నారు. అందులో నటీనటుల మాస్కులు, వాటి వెనుక ఉన్న అసలు నిజాలు అనే ఉద్దేశ్యం వచ్చేలా షేర్ చేసిన ఈ వీడియోలో ఈ ఏడాది ఆగస్టులో 'నిరమ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లోకి రాబోతున్నది అని ప్రకటించారు. కానీ డేట్ మాత్రం రివీల్ చేయలేదు. ప్రజెంట్ ఈ వీడియో వైరల్ అవుతున్నది.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1,
Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com